18 వ వసంతంలోకి ...
# సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
శనివారం 22 మార్చి 2025 పేజీలు : 11

## రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

### -జిల్లా కలెక్టర్ గౌతం పోట్రు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 21): నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి ఆర్థిక పురోగతిని సాధించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ తెలిపారు. షెడ్యూల్డు కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వారు ఈ పథకాన్ని జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తున్నారు.జిల్లాలోని షెడ్యూల్డు కులాలకు చెందిన 21 నుంచి 60 సంవత్సరాల మధ్య వయస్సు గల నిరుద్యోగులు ఈ పథకానికి అర్హులు. ఉపాధి హామీ పథకాల కోసం వయస్సు 21-55 సంవత్సరాలు, భూసంబంధ, ఉద్యానవన, వ్యవసాయ పరికరాల పథకాల కోసం మిగతా 3లో

## పదవ తరగతి పరిక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 21) : పదవ తరగతి పరీక్షలు సజావుగా జరిగేలా అధికారులు, పోలీసులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సూచించారు. శుక్రవారం నాడు ప్రారంభమైన పరీక్షల సరళిని ఆయన తనిఖీ చేశారు. ఇందులో భాగంగానే... రాజేందర్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష నిర్వహణ సరళిని పరిశీలించారు. వేసవి కాలం అయినందున విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా త్రాగునీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. పరీక్షా కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మెయిన్ గేట్ వద్ద విద్యార్థులను విద్యార్థినులను వేరువేరుగా తనిఖీ చేసి పరీక్ష కేంద్రంలోకి పంపాలని పోలీసులకు సూచించారు. పరీక్షా కేంద్రంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని చీఫ్ సూపర్డెంట్‌ను కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు, పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్, ఉన్నారు.

## వసతి గృహాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

### - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 21): జిల్లాలో ఉండే అన్ని వసతి గృహాలలో మౌలిక సదుపాయాలు కలిపించి మంచి వాతావరణములో విద్యార్థులు చదువుకునే ఆవకాశం కలిపించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శుక్రవారం క్యాంపు కార్యాలయం నుండి అన్ని వసతి గృహాల వార్డెన్ లతో జూమ్ సమావేశం నిర్వహించారు.. కల్లెక్ట్రేట్ కార్యాలయ వి సి హాలు నందు ఎస్సి, బిసి, గిరిజన సంక్షేమ అధికారులు పాల్గొన్నారు. వసతి గృహాల వార్డెన్ల తో అయన మాట్లాడుతూ జిల్లా లో ఉండే అన్ని వసతి గృహాలకు ఇప్పటికే మంజూరు చేసిన నిదులతో వసతి గృహాలలో రిపిర్ పనులు పూర్తి చేశామన్నారు. మిగతా 3లో




## వట్టినాగులపల్లిలో అక్రమ నీటి వ్యాపారాన్ని అడ్డుకునేదెవరూ..!



6 లో

- ఫిర్యాదులు చేసినా పట్టించుకోని అధికారులు - గండిపేట్ మండల తహశీల్దార్‌కు విన్నవించిన బీఆర్ఎస్ నాయకులు బక్కని సాయికుమార్

### రేపు కాంగ్రెస్ పార్టీ

## సన్నాహక సమావేశం

- హాజరు కానున్న జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీధర్‌బాబు
- సమావేశాన్ని విజయవంతం చేయాలన్న డీసీసీ చీఫ్ చల్లా నర్సింహ్మారెడ్డి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 21) : ఈ నెల 23 ఆదివారం నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశం నిర్వహించనున్నామని, ఈ సమావేశానికి పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ఐటి - పరిశ్రమల శాఖ మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, పార్టీ సీనియర్ నాయకులు చల్లా వంశీ చందర్ రెడ్డి హాజరు కానున్నారని తెలిపారు. అదే విధంగా ఈ సమావేశానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ జిల్లాలోని ఎమ్మెల్యేలందరూ హాజరవుతారని టీయూఎఫ్ఐడీసీ చైర్మన్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి తెలిపారు. కావున జిల్లాలోని పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అందరూ హాజరుకాగలరని ఆయన విజప్తి చేశారు.

# ప్రశాంతంగా పది పరీక్షలు

- మొదటిరోజు ఏడుగురు గైర్హాజరు
- ఎంఈఓ నర్సింగ్ రావు
- పరీక్షా కేంద్రం వద్ద గట్టి బందోబస్తు : ఎస్సై శ్రీధర్ రెడ్డి



పెద్దేముల్ , మేజర్‌న్యూస్(మార్చి 21): పదో తరగతి పరీక్షలు మొదటి రోజు ఏడుగురు విద్యార్థులు గైరాజర్ అయినట్లు పెద్దేముల్ మండల విద్యాధికారి నర్సింగ్‌రావు శుక్రవారం తెలియ చేశారు. పరీక్ష సమయం పూర్తి అయిన తరువాత ఎవరిని అనుమతి ఇవ్వలేదన్నారు.మొదటి రోజు జరిగిన తెలుగు పరీక్షకు 532 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా, ఏడుగురు గైరాజర్ కాగ, 525 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు చెప్పారు.పెద్దేముల్ బాలుర ఉన్నత పాఠశాలల్లో నలుగురు, బాలికల ఉన్నత పాఠశాలల్లో ఒక్కరు, మంబాపూర్ ఉన్నత పాఠశాలల్లో ఇద్దరు గైరాజర్ అయ్యారని ఛీఫ్ సూపర్‌డెంట్‌లు తెలియచేశారు. మొదటి రోజు కావడంతో విద్యార్థులు ఉదయం 8.00 గంటలకే పరీక్ష కేంద్రాల వద్ద బారులు తీరారు. పరీక్ష సెంటర్ వద్ద ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పరిసరాల్లో 144 సెక్షన్ అమలు చేయడం జరిగిందని , మిగతా 3లో

సూర్య
www.suryaa.com
శనివారం
22 మార్చి 2025

# మిషన్ భగీరథ నీటి నిలువ ట్యాంకు నిర్మాణానికి భూమిపూజ

▶▶ కొల్కులపల్లిలో ఎమ్మెల్యే కసిరెడ్డి సహకారంతో భగీరథ సంప్ నిర్మాణానికి రూ. **8**లక్షలు మంజూరు

▶▶ భగీరథ ఏఈఈ శ్రీనివాస్, స్థానికులతో కలిసి నిర్మాణ పనులు ప్రారంభించిన ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 21): ఎవేసవిలో గ్రామపంచాయతి పరిధిలోని ప్రజలందరికి తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మిషన్‌భగీరథ తాగునీటి నిల్వకు ప్రత్యేక సంప్ నిర్మాణం చేపడుతున్నట్లు మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయమార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. గ్రామస్థులకు ఇబ్బందులు తలెత్తకుండ ట్యాంకు నిర్మాణానికి తోడ్పాటునందించాలని కోరినవెంటనే ఎమ్మెల్యే కపిరెడ్డి 8లక్షల రూపాయలను కేటాయించినట్లు, ఈ నిధులతో 10వేల లీటర్ల నీటి సామర్ధ్యం కలిగిన నీటి నిల్వ సంప్‌ను నిర్మించనున్నట్లు ఆయన వివరించారు. ఈ మేరకు భగీరథ ఏఈఈ గాలి శ్రీనివాస్, పంచాయతి కార్యదర్శి నవీన్, గ్రామస్థులతో కలిసి ఏఎమ్‌సి మాజీ చైర్మన్ ట్యాంకు నిర్మాణ పనులకు భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ట్యాంకు నిర్మాణం వల్ల కొల్కులపల్లి గ్రామపంచాయతిలోని రాజీవ్‌నగర్‌తాండ, బంజారాహిల్స్ కాలనీలకు భగీరథ తాగునీటిని సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండ చర్యలు చేపట్టిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి ప్రజలందరి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు భట్టు కిషన్‌రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, ఆయా తాండాల ప్రజలు, కొల్కులపల్లి గ్రామస్థులు పాల్గొన్నారు.

# తాగడానికి డబ్బు ఇవ్వలేదని.... భార్యను గొడ్డలితో నరికి



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (మార్చి 21): మద్యం తాగ డానికి డబ్బులివ్వలేదనే కారణంతో కట్టుకున్న బార్యనే కడతేర్చాడు. మద్యానికి బానిసై భార్యను చంపితే కాని వడ్డీ డబ్బులు తనకు చెందవని బావించిన వ్యక్తి దారుణంగా గొడ్డలితో తన భార్య గొంతు నరికి హత్యచేసి పరారైన ఘటన శుక్రవారం రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ మండలంలో చోటుచేసుకుంది. పట్టణ సిఐ విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పరూఖ్‌నగర్ మండలం అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన చిన్నయ్యల పరుశరాములు అలియాస్ చిట్టయ్య మద్యానికి బానిసగా మారాడు. ఆస్థి పంపకాల్లో తనకు వచ్చిన భూమిని అమ్మి ఇద్దరి కూతుళ్ల వివాహం చేసిన తరువాత మిగిలిన రు. 2లక్షల యాభై వేలను పరుశరాములు భార్య జమున ఇతరులకు వడ్డీకి అప్పుగా ఇచ్చింది. తాగుడుకు బానిసైన పరశరాములు డబ్బు ఇవ్వాలని పలు మార్లు భార్యపై వత్తిడి తెచ్చినా ఆమె ఇవ్వకపోవడంతో ఆమెను చంపితే తనకే ఆ డబ్బు చెందుతుందని భావించాడు. ఈ నేపథ్యంలోనే గురువారం రాత్రి తన భార్య జమున (33) ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో పరుశరాములు పక్కనే ఉన్న గొడ్డలిని తీసుకుని గొంతు నరికి వేశాడు. ఈ ఘటనతో ఒక్కసారిగా అరుపులు బయటకు వినిపించాయి. దీంతో సమీప ఇంటిలో ఉన్న గ్రామస్థుడైన చీమల మల్లేష్ అక్కడికి వెల్లగా అతన్ని చూసిన పరుశరాములు పారిపోయాడు. విషయం ఏమయి ఉంటుందా అని ఇంటి లోపలికి వెళ్లి చూడగా అప్పటికే జమున రక్తపుమడుగులో చనిపోయి పడివుంది. వెంటనే విషయాన్ని గ్రామస్థులకు తెలిపిన మల్లేష్ వారి సహాయంతో షాద్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ విషయమై కేసు నమోదు చేసుకుని జమున మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన పోలీసులు



నిందితున్ని ఇరవై నాలుగు గంటల లోపు పట్టుకుని రిమాండ్ కు తరలించారు. శంషాబాద్ డిసిపి బి రాజేశ్ పర్యవే క్షణలో అడిషనల్ డిసిపి రామ్‌కుమార్, ఏసిపి ఎన్‌సిహెచ్ రంగస్వామి ఆద్వర్యంలో పట్టణ సిఐ విజయ్ కుమార్ నేతృత్వంలో ఎస్ఐ శరత్ కుమార్ , కానిస్టేబుల్‌లు నరేందర్, కనకరాజు, రాజేశ్, నర్సింలు, అనంతయ్య, అనిల్ లు కేసు చేదనలో చాకచ క్యంగా వ్యవహరించిన కారణంగా వారికి ఉన్నతాదికారుల నుండి తగిన రివార్డులు అందించేందుకు సిపారసు చేస్తున్నట్లు తెలిపారు.

## బడంగ్‌పేట్ కార్పోరేషన్‌లో ఇంటి పన్నుల... వసూళ్లు

★రోజుకు ఐదు ఆరు కాలనీలలో పర్యటించిన కమిషనర్ సరస్వతి, అధికారులు





బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 21): ఇంటి ఆస్తి పన్నుల లక్ష్యాన్ని ఛేదించడం కోసం రోజుకు ఐదు,ఆరు కాలనీలో కమిషనర్ సరస్వతి తో పాటు వివిధ శాఖల అధికారులు పర్యటి స్తున్నారు. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ కాలనీలలో ఇంటి పన్నులు కట్టకుండా మొండికేస్తున్న యజమానులకు అవగాహన కల్పించి వసూలే లక్ష్యంగా ముందుకు కార్పొరేషన్ అధికారులు సాగుతున్నారు. పలు కాలనీలో బకాయి పడ్డ ఇళ్లను దృష్టిలో పెట్టుకొని పన్నులు కట్టించేలా చేస్తున్నారు. అనంతరం మొండికేసిన యజమానుల డ్రైనేజీ, మంచినీళ్ల లైలను బంద్ చేస్తున్నారు. సంవత్సరం బడ్జెట్ ముగింపుకు పది రోజులు ఉండడంతో కార్పొరేషన్‌లో ఉదయం నుంచి వివిధ శాఖలా అధికారులు కమిషనర్ కలిసి అల్మాస్గూడ, మల్లాపూర్ కాలనీలలోనున్న కాలినీలు అదేవిదంగా ద్వారకా బాలాజీ కాలనీలలో శుక్రవారం పర్యటించారు. అనంతరం అక్కడక్కడ కాలనీలో ఉన్న సమస్యలను కూడ కాలనీవాళ్ళను అడిగి తెలుసుకున్నారు. బడంగ్పేట్ కార్పొరేషన్ ప్రజలందరూ ఇంటి పన్నులు కట్టడానికి అందరూ సహకరించాలని కమిషనర్ సరస్వతి కోరారు.

## ఫ్యూచర్ సిటిలో కలపాలని సబితాఇంద్రారెడ్డికి వినతి పత్రం



మహేశ్వరం,మేజర్‌న్యూస్(మార్చి21): మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలపాలని శుక్రవారం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డికి వారి నివాసంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అంగోత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం ఏర్పటు చేయదలచిన ఫోర్త్ సిటీలో మహేశ్వరం మండలం నుండి కేవలం రెండు గ్రామలనే ఫ్యూచర్ సిటీలో కలిపారని, తుమ్మలూరు, మోహబ్బాత్ నగర్ కలిపిన విషయం పత్రికల ద్వారా తెలుసుకోవడం జరిగింది. 'ఫోర్త్ సిటీలో కలపలనుకుంటే మహేశ్వరం మండలంలోని 31 గ్రామ పంచాయతీలను కలపాలని మేము డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఫోర్త్ సిటీలో కలపడానికి పూర్తిగా సహకరిస్తాము కలపని యెడల బిఆర్ఎస్ పార్టీ తరుపున పెద్దఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నామని పేర్కొన్నారు. స్థానిక శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డిని కలిసి ఫోర్త్ సిటీలో అన్ని గ్రామాలను కలిపే విధంగా మహేశ్వరం మండలం తరుపున ప్రభుత్వాన్ని అసెంబ్లీలో ప్రశ్నించాలని కోరమని అన్నారు. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కూడా సానుకూలంగా స్పందించి తప్పకుండా అసెంబ్లీలో మాట్లాడుతానన్ని అన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్, హన్మగళ్ల చంద్రయ్య, పాండు యాదవ్, వెంకటేశ్వర్‌రెడ్డి, మునగాపాటి నవీన్, ఆనంద, దేవుళా, సుధీర్‌గౌడ్, మోతీలాల్, రాయప్ప, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# స్మశానవాటిక స్థలాన్ని కాపాడాలి

## గ్రామస్తులు తహసీల్దార్‌కు ఫిర్యాదు




కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 21): స్మశానవాటికలో భూమిని కబ్జాచేసి ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం తహసీల్దార్ గోపాల్‌కు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. కందుకూరు మండలం కొత్తూర్ గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామం గఫూర్‌నగర్‌లో సర్వేనంబర్ 9,10,11,12లలో స్మశానవాటిక ఉందని, వందల సంవత్సరాలనుండి అక్కడే సమాధులు చేస్తున్నామని ఆయా సర్వేనంబర్లకు హద్దులు లేనందున ఇరువైపుల ఉన్న రైతులు జేసీబీతో భూమిని చదును చేసి, సమాదులు,స్మశానాలను తొలగించి భూమిని ఆక్రమించుకుంటున్నారని తహసీల్దార్‌కు తెలిపారు. అట్టి భూమిని కాపాడి, హద్దులు గుర్తించి, భూమిని కాపాడాలని, భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

## బీజేపీ జిల్లా అధ్యక్షుడికి వేణుగోపాల్ అభినందనలు



శంషాబాద్, మేజర్‌న్యూస్ (మార్చి 21) : భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి రూరల్ జిల్లా అధ్యక్షులుగా ఇటీవల నియమితులైన పంతంగి రాజ్ భూపాల్ గౌడ్‌ను ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బీజేపీ సీనియన్ నాయకులు బుక్కా వేణుగోపాల్ మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం నాడు రాజ్ భూపాల్ గౌడ్ నివాసానికి చేరుకున్న వేణుగోపాల్ ఆయనను శాలువాతో సత్కారించి శుభాభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి నానవాల్ల కుమార్ యాదవ్, నర్మద మాజీ సర్పంచ్ సిద్దులు, బీజేపీ మండల ఉపాధ్యక్షులు బూరుకుంట సంజీవ, బీజేపీ నాయకులు బూరుకుంట గోపాల్, ఎల్లని నగేష్ గౌడ్, సంతోష్ గౌడ్, బొమ్మ నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

### మాడ్గుల మండలంలో ప్రశాంతంగా

# "పది" పరీక్షలు ప్రారంభం

★మాడ్గుల, ఇర్విన్‌ల్లోని మూడు కేంద్రాల్లో తొలిరోజు **452**మందికి నూరుశాతం హాజరు ★వివరాలు వెల్లడించిన మండల విద్యాధికారి సర్దార్‌నాయక్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 21): మాడ్గుల మండలంలో పదవతరగతి వార్షిక పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మాడ్గుల జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో రెండు పరీక్షా కేంద్రాలతో పాటు ఇర్విన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేంద్రంలో మొత్తంగా 425మంది విద్యార్థులకు గాను తొలిరోజు నూటికి నూరుశాతం విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు మండల విద్యాధికారి సర్దార్‌నాయక్ తెలిపారు . ఈ సందర్భంగా మాడ్గుల కేంద్రం-ఎ లో 179మంది, కేంద్రం-బిలో162మందితో పాటు ఇర్విన్ పరీక్షా కేంద్రంలో 111మంది మొత్తంగా 452 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు ఆయన వివరించారు.

# ప్రశాంతంగా పది పరీక్షలు



పదో తరగతి పరీక్ష కేంద్రం వద్ద గట్టీ పోలీస్ బందో బస్తు

మొదటిపేజీ తరువాయి...

చుట్టు పక్కల ఉన్న జీరాన్స్ సెంటర్‌లను మూయిచడం జరిగిందని పెద్దేముల్ ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి తెలియచేశారు. మొదటి రోజు కావడంతో విద్యార్థులు కాస్త భయందోళనకు గురైనట్లు తెలస్తుంది. పెద్దేముల్ ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి పరీక్షకు వచ్చిన విద్యార్థులకు ఎవరు భయపడకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలని ధైర్యం కల్పించాడు. అనంతరం ఆల్ ధీ బెస్ట్ చెప్పారు.

పరీక్ష కేంద్రంను తనికి చేసిన ఎమ్మార్వో, ఎంఈఓ

పెద్దేముల్ మండలంలో పెద్దేముల్, మంబాపూర్ గ్రామాలల్లో జరుగుతున్న పరీక్ష కేంద్రాలను మొదటి రోజు శుక్రవారం పెద్దేముల్ తహసీల్ధార్ వెంకటేష్ ప్రసాద్, ఎంఈఓ నర్సింగ్‌రావు, ఇన్‌చార్జ్ డీయల్‌పీఓ రతన్‌సింగ్‌లు పరిశలించారు. ఎంత మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు... ఎంత మంది గైరాజర్ అయ్యారని ఆయా పాఠశాలల ప్రదానోపాధ్యా యులకు అడిగి తెలసుకు న్నారు. మొత్తం 532 మం దికి ఏడుగురు గైరాజర్ అయినట్లు ఎంఈఓ నర్సిం గ్‌రావు తెలియచేశారు. విద్యార్థులకు తాగునీటితో పాటు అన్ని వసతులు కల్పించడం జరిగిందన్నారు. పదో తరగతి పరీక్షలు సీసీ కెమెరాల ఆదీనంలో కొనసాగినట్లు అధికారులు తెలియచేశారు. విద్యార్థులకు తాగునీటితో పాటు వైధ్య సేవలు కూడ అందుబాటుల్లో ఉంచడం జరిగిందన్నారు.



హల్ టికెట్ నెంబర్‌లు చూస్తున్న విద్యార్థులు



చిట్టిలు తనికి చేస్తున్న బీయల్‌పీఓ రతన్‌సింగ్



పెద్దేముల్‌లో పదో తరగతి పరీక్ష కేంద్రం వద్ద పరీక్ష రాయడానికి వచ్చిన విద్యార్థులు



పరీక్ష రాయడానికి వెళుతున్న విద్యార్థులు

## శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు

# సీఎంకు ఆహ్వానం



సీఎం రేవంత్‌రెడ్డికి ఆహ్వాన పత్రిక అందిస్తున్న ఆలయ ధర్మకర్తలు

కొడంగల్, మార్చి 21 (మేజర్‌న్యూస్): తిరుమల తిరుపతికి అనుసంధానంగా కొనసాగే కొడంగల్ శ్రీ వేంకటేశ్వరస్వామి 45వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 24 నుంచి ప్రారంభం కానున్నాయి. పేదల తిరుపతిగా పేరొందిన శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ప్రతీ ఏటా అంగరంగవైభవంగా కొనసాగుతాయి. స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ ధర్మకర్తలు శుక్రవారం హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు నందారం శ్రీనివాస్‌గుప్త, రాజేందర్, రత్నం, ప్రశాంత్, ఓం ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# పది విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

● జిల్లా ఎస్పి కె.నారాయణరెడ్డి




వికారాంబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 21): ప్రశాంతమైన వాతావరణంలో పది విద్యార్థులు పరీక్షలు రాసేందుకు పోలీస్ సిబ్బంది తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పి నారాయణరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వికారాబాద్ పట్టణంలోని పలు పరీక్ష కేంద్రాలను సందర్శించి బందోబస్తును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ సందర్భంగా ఎస్పీ పరీక్ష కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందితో మాట్లాడి, భద్రతా ఏర్పాట్లపై సూచనలు ఇచ్చారు. ప్రశాంతంగా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షలకు హాజరైన విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, కేంద్రాల చుట్టుపక్కల అనవసరంగా తిరుగుతున్న అనుమానాస్పద వ్యక్తులపై నిఘా పెట్టాలని సూచించారు. అలాగే, పరీక్షా కేంద్రాల వద్ద రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులు ఉల్లాసంగా, స్వేచ్ఛగా పరీక్షలు రాయాలన్నారు. పరీక్షల నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని ఎస్పీ తెలిపినారు. అంతేకాక, తల్లిదండ్రులు, విద్యార్థులు, పరీక్షా కేంద్రాల సిబ్బంది ఎవరికైనా ఏదైనా సాయం అవసరమైతే సంబంధిత పోలీస్ స్టేషన్ లేదా కంట్రోల్ రూమ్‌ను లేదా డైల్ 100 ను సంప్రదించాలని ఆయన సూచించారు. 10 వ తరగతి పరీక్షల విజయవంతమైన నిర్వహణకు పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో సహకరించేందుకు సిద్ధంగా ఉందని ఎస్పీ గారు పేర్కొన్నారు.

# రాజకీయ పార్టీల సూచనలతో కేంద్ర ఎన్నికల కమిషన్‌కు నివేదికలు పంపిస్తాం




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(మార్చి,21):ఎన్నికల సమయంలోనే కాకుండా, సాధారణ పరిస్థితుల్లోనూ రాజకీయ పార్టీల ప్రతినిధుల సూచనలతో కేంద్ర ఎన్నికల కమిషన్‌కు నివేదికలు పంపుతామని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ వీసీ హాల్‌లో నిర్వహించిన ఆల్ పార్టీ సమావేశంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డీఆర్ఓ హరిప్రియ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ గౌతం మాట్లాడుతూ, జిల్లాలో జనాభా పెరుగుతోందని, దాంతో ఓటర్ల సంఖ్య కూడా పెరుగుతోందని చెప్పారు.

ఈ నేపథ్యంలో ప్రతి పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించాలని సూచించారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు సకాలంలో చేయాలని, వాటిని బీఎల్ఈలు ఓటర్లకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. సాధారణ అభ్యంతరాలు ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. బూతుల మార్పు కష్టమైన ప్రక్రియ అయినా అవసరమైతే కొత్త పోలింగ్ బూతుల ఏర్పాటుకు వెనుకాడమని స్పష్టం చేశారు. ఒకే కుటుంబానికి చెందిన వారు వేర్వేరు బూతుల్లో ఉన్నా, ఫారం-8 ద్వారా బూతు మార్పుకు దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. తండాలలో పార్టీ ప్రతినిధుల సూచనల మేరకు పరిశీలన జరిపి, అవసరమైతే కొత్త బూతులు ఏర్పాటు చేస్తామని కలెక్టర్ వెల్లడించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు అన్ని పార్టీల సహకారం అవసరమని, సందేహాలుంటే వెంటనే అధికారులను సంప్రదించాలని ఆయన సూచించారు.

# రాజీవ్ యువ వికాసం

## పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

మొదటిపేజీ తరువాయి...

21-60 సంవత్సరాలు ఉండాలి. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 1,50,000 లోపు, పట్టణ/మున్సిపాలిటీ ప్రాంతాల్లో రూ. 2,00,000 లోపు ఉండాలి. దరఖాస్తుదారులు మీ సేవ ద్వారా పొందిన కుల ధ్రువపత్రం, ఒక సంవత్సరంలోపు ఆదాయ ధ్రువపత్రం, ఆధార్ కార్డ్, ఫుడ్ సెక్యూరిటీ కార్డ్ కలిగి ఉండాలి. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న అభ్యర్థులే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన అభ్యర్థులు 2025 మార్చి 17 నుండి ఏప్రిల్ 5 తేదీ వరకు https://tsobmmsnew.cgg.gov.in

ఆన్లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. మరిన్ని వివరాల కోసం 040-24020610 నెంబర్‌లో సంప్రదించవచ్చు.

సంప్రదించాల్సిన చిరునామా :

ఎస్.సి. కార్పొరేషన్ కార్యాలయం,రూమ్ నెం. 5-16, రెండవ అంతస్తు, సమీకృత జిల్లా కార్యాలయం,అంతాయిపల్లి గ్రామం,శామీర్‌పేట్ మండలం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా. ఈ పథకం ద్వారా యువత ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకుని ఆర్థికంగా ఎదగగలరని జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ తెలిపారు.

# వసతి గృహాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

మొదటిపేజీ తరువాయి...

పనులకు సంబంధించిన ప్రతి హాస్టల్‌లో రూఫ్ లీకేజీ, టైలెట్స్, రన్నింగ్ వాటర్, కిటికీలు, తలుపులు, త్రాగునీటికి ఆర్ ఓ ప్లాంట్స్ అన్ని మౌలిక సదుపాయాల ఏర్పాట్లపై మండలం వారిగా పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన్ని వసతి గృహాలకు కలర్ ఇవ్వడం జరిగింది... పెయింటింగ్ పూర్తి చేశారా, ఎక్కడైనా ఏమైనా సమస్యలున్నాయా హాస్టల్ వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంకనూ ఏ హాస్టల్‌లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు, ఎన్ని రూములు ఉన్నాయి, ఏఏ పనులు ఇంకా పెండింగ్ ఉన్నవి, చేసిన పనులే కాకుండా ఇంకా మిగిలిపోయిన పనులను పూర్తి చేయాలనీ ఆదేశించారు. మెనూ ప్రకారం భోజనం పెట్టాలి, పిల్లలు, వారి తల్లి తండ్రులు ఏమంటున్నారు అని వివరాలు అడుగగా... హాస్టల్‌లు అన్ని కలర్ వేసి నందున చాలా బాగా కనిపిస్తున్నాయి, పిల్లలు అందరు చాలా సంతోషం గా ఉన్నారని వార్డెన్ లు తెలిపారు.. వెల్ఫేర్ అధికారులందరు హాస్టల్ లను సందర్శించాలని తెలిపారు..జూమ్ మీటింగ్‌లో విసి హాలు నుండి అదనపు కలెక్టర్ (స్తానిక సమస్థలు ) సుదీర్, డిఆర్‌డి ఏ శ్రినివాస్, సాంఘీక సంక్షేమ అభివృది అధికారి మల్లేశం, బి సి సంక్షేమ అధికారి ఉపేందర్, గిరిజన సంక్షేమ అధికారి కమలాకర్ రెడ్డి, ,ఎస్సి, బి, సి, గిరిజన వసతి గృహాల వార్డెన్లు, తదితరులు పాల్గొన్నారు.

# మొదటి రోజు 8 మంది విద్యార్థులు గైర్హాజరు



దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 21): దోమ మండలం కేంద్రంలో మొదటి రోజు జరిగిన పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు దోమ మండల విద్యాధికారి వెంకట్ తెలిపారు. మండల పరిధిలోని రెండు పరీక్షా కేంద్రాలలో 452 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, 444 మంది విద్యార్థులు హాజరైనట్లు 8 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు మండలవిద్యాధికారి తెలిపారు. ప్రతీ విద్యార్థిని క్షుణ్ణంగా పరిశీలించి పరీక్ష హాల్లోకి అనుమతి ఇచ్చామని విద్యాధికారి వెంకట్ తెలిపారు.

# ఫ్యూచర్ సిటీయే మన లక్ష్యం

- జెఏసి ఛైర్మన్‌గా రఘుపతి
- ఫ్యూచర్ సిటీ గురించి అమీర్‌పేట్‌లో సమావేశం ఏర్పాటు





మహేశ్వరం,మేజర్‌న్యూస్(మార్చి21): మండలంలోని అన్ని గ్రామాలను ఫ్యూచర్ సిటీ కలిపే వరకు మన లక్ష్యమని జెఏసి ఛైర్మన్ ఒత్తుల రఘుపతి తెలిపారు. శుక్రవారం మండలంలోని అమీర్‌పేట్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రఘుపతి మాట్లాడుతూ...మహేశ్వరం మహానగరమని చెప్పి ఈ రోజు మహేశ్వరం లేకుండానే ఫ్యూచర్ సిటీ ఏర్పాటు చేయడం ఎంతవరకు సమాంజసమని అన్నారు.హైదరాబాద్‌కు కూతపెట్టు దూరంలో ఉన్న మహేశ్వరాని కాదని దూరంగా ఉన్న గ్రామాలను ఫ్యూచర్ సిటీలో వీలినం చేస్తున్నారని మహేశ్వరాన్ని ఎందుకు కలపడంలేదని,ఫ్యూచర్ సిటీలో కలిపే వరకు పోరాటం అగదని అన్నారు. మహేశ్వరం అభివృద్ధికి అన్ని రాజకీయ పార్టీలు కలసి పోరాడుదామని పేర్కొన్నారు. మహేశ్వరం నుండి కొన్ని ప్రభుత్వ కార్యాయలలు తరలివెళ్ళయని , ఇంక ముందు వెళ్ళకుండా పోరాడుద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో సలహాదారులు కడారి జంగయ్యయాదవ్,దోమ యాదగిరి రెడ్డి, కె జగన్‌రెడ్డి, గౌరవ అధ్యక్షులు కర్నాటి మనోహర్, వట్టేల మల్లేష్ యాదవ్, దత్తు నాయక్ ,నాయకులు మిద్దె సుదర్శన్‌రెడ్డి, హన్మగళ్ల చంద్రయ్య,అంగోత్ రాజు నాయక్, మాధవాచారి, రాఘవేందర్‌రెడ్డి,ఎరవికుమార్,ఆంధ్యానాయక్,కంది రమేష్ ,నర్సింహ్మయాదవ్,కృష్ణా నాయక్, ఆవుల యాదయ్య, నర్సింహ్మ కర్నాటి చంద్రకాంత్ , పాండు నాయక్, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు నోటి ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

### దంత వైద్యులు రాకేష్‌కుమార్



పరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (మార్చి 21) : సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరు విదిగా తమ నోటి ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, మానవ శరీరంలో నోటి ఆరోగ్యం ముఖ్యపాత్ర పోషిస్తుందని ప్రముక దంత వైద్యుడు రాకేష్‌కుమార్ తెలిపారు. పట్టణంలోని నూర్ ఇంజనీరింగ్ క ళాశాల భవనంలో కొనసాగుతున్న గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ, పిజి కళాశాలలో మైక్రోబయాలజీ శాఖ హెడ్, అద్యాపకురాలు కళాజ్యోతి ఆద్వర్యంలో ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్పవం సందర్బంగా విద్యార్థులతో సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ కోఠిలోని ప్రముఖ దంత వైద్యులు రాకేష్ కుమార్ హాజరూ విద్యార్థులకు నోటి ఆరోగ్యంపై విద్యార్థులకు పలు సూచనలు సలహాలు అందజేశారు. ఇందులో బాగంగా దంత వైద్యులు నోటి వ్యాదులు, అసాదార నతలకు ఎలా చికిత్పలు నిర్వహిస్తారో పలు విషయాలను వెల్లడించారు. దంత వైద్యులు అందించే సాదారణ చికిత్సలతో పాటు నోటిని ఎలా కాపాడుకోవాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నీతా పోలె, అద్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీడాకారులు గెలుపోటములతో నిరాశ చెందొద్దు : మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం

### -విన్నర్‌గా ఊరెళ్ల, రన్నర్‌గా రామన్నగూడ





చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 21)ః క్రీడాకారులు గెలుపోటములతో నిరాశ చెందొద్దని మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం అన్నారు. మండల కేంద్రంలోని కేవీ రంగారెడ్డి గ్రౌండ్‌లో పర్మన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్‌లో 44జట్లు పాల్గొన్నాయి. నెల రోజుల పాటు నిర్వహించిన టోర్నమెంట్ శుక్రవారం పైనల్ మ్యాచ్ ఊరెళ్ల-రామన్నగూడ జట్లు తలపడగా ఊరెళ్ల జట్టు విన్నర్‌గా, రామన్నగూడ జట్టు రన్నర్‌గా నిలిచాయి. విన్నర్ జట్టుకు షీల్డ్‌తో పాటు రూ.50వేలు, రన్నర్ జట్టుకు షీల్డ్‌తో పాటు రూ.25వేలు అందజేశారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.... క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుడ్యానికి దోహదపడుతాయన్నారు. క్రీడల వల్ల నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవచ్చని తెలిపారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని, నేటి ఓటమి, రేపటి విజయానికి నాంది అని తెలిపారు. క్రీడాకారులు ప్రతిభ చాటి జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. ఇలాంటి పోటీలు నిర్వహించడం ద్వారా యువతలోని ప్రతిభ వెలికి వస్తుందన్నారు. క్రీడలతో స్నేహసంబంధాలు మెరుగుపడాయన్నారు. తండ్రి జ్ఞాపకార్థంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించి క్రీడాకారులను ప్రోత్సాహించిన పెద్దోళ్ల దయాకర్‌ను అభినందించారు. ఈకార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి జి.వెంకట్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, బీజేపీ యువనాయకులు మల్గారి వైభవ్‌రెడ్డి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, ఊరెళ్ల మాజీ సర్పంచులు జహంగీర్, నర్సింలు, నాయకులు కుంచం శ్రీనివాస్, బాయికాడి యాదయ్య, క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

## అన్నదాన సత్ర భవన నిర్మాణానికి విరాళం



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (మార్చి 21) : షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని 22, 23 వార్డుల పరిధిలో నిర్మితమవుతున్న కట్టమైసమ్మ ఆలయంలోని అన్నదాన సత్ర భవన నిర్మాణానికి పరిగిరోడ్డులోని భవాని ఇంజనీరింగ్ యాజమాన్యం రు. 50 వేల విరాళాన్ని అందించింది. శుక్రవారం అన్నదాన సత్ర భవన నిర్మాణానికి అవసరమయ్యే 50 వేల రూపాయల ప్లంబర్ సామాగ్రి అందించేందుకు భవాని ఇంజనీరింగ్ యాజమాన్యం ఇస్నాతి శశిదర్, గంగాధర్‌లకు కట్టమైసమ్మ దేవాలయ కమిటీ అధ్యక్షులు నల్లమోని శ్రీధర్ దన్యవాదాలు తెలిపారు.

## ఫుట్ పాత్‌లను తొలగించండి

### మున్సిపల్ కమిషనర్‌కు బీజేవైఎం నాయకుల వినతి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 21): జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ ప్రధాన రహదారికిరువైపులా ఫుట్ పాత్ లు ఆక్రమణకు గురవుతున్నాయని, దీంతో ఇక్కడి రహదారి నుంచి వచ్చి పోయే ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని జల్ పల్లి బీజేవైఎం నాయకులు ఆరోపించారు. అక్రమంగా నిర్మించిన ఫుట్ పాత్ లను తొలగించాలని బీజేవైఎం నాయకులు శుక్రవారం జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ బి వెంకట్రామ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం నాయకులు మాట్లాడుతూ. శ్రీరామ కాలనీ ప్రధాన రహదారి అస్తవ్యస్తంగా మారిందన్నారు. రహదారులకు ఇరువైపులా ఉన్న ఫుట్ పాత్ లు ఆక్రమణకు గురి కావడంతో పరిస్థితి దారుణంగా మారిందన్నారు. నిత్యం వందలాది వాహనాలతో ఇక్కడి రహదారులు గజిబిజిగా ఉంటాయని, ఇక ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ సమస్యతో వాహనదారులు నాన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. దీనికితోడు పరిశ్రమలకు సంబంధించి ట్రక్కులు, కంటైనర్లు ఉదయం వేళ అధిక లోడ్లతో రావడంతో స్కూల్ కి వెళ్లే విద్యార్థులు అనేక అవస్థలు పడుతూ, ప్రాణాలను అరచేతులో పెట్టుకొని ప్రయాణం చేయవలసిన పరిస్థితి ఇక్కడ నెలకొందన్నారు. శ్రీరామ కాలనీ రోడ్డుకిరువైపులా వెలిసిన షెడ్లను తొలగించి ట్రాఫిక్ సమస్యను తొలగించాలని కమిషనర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం అధ్యక్షులు పెబ్బేటి నాగార్జున, బీజేవైఎం ఉపాధ్యక్షులు సంతోష్, బీజేవైఎం జనరల్ సెక్రెటరీ మురళి, సుమిత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా రూరల్ అధ్యక్షులుగా పంతంగి రాజ్‌భూపాల్‌గౌడ్

★సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నందిగామ మండల అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా నేతలు



నందిగామ, మేజర్‌న్యూస్ (మార్చి 21): భారతీయ జనతాపార్టీ రంగారెడ్డి జిల్లా రూరల్ అధ్యక్షులుగా పంతంగి రాజ్‌భూపాల్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఈ మేరకు శుక్రవారం బిజెపి నందిగామ మండల అధ్యక్షులు వడ్ల అరవింద్‌చారితో పాటు రాష్ట్ర కార్యవర్గసభ్యులు అందె బాబయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మనోహర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి దేపల్లి అశోక్‌గౌడ్, కమ్మ రి భూపాల్‌చారి తదితరులు రాజ్‌భూపాల్‌రెడ్డిని శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల బిజెపి , బిజెపి మోర్చాల నాయకులు పాల్గొన్నారు.

## కందుకూరు వారాంతపు తైబజార్ 5.59 లక్షలు



కందుకూరు, మేజర్‌న్యూస్ (మార్చి 21): కందుకూరు మండల కేంద్రంలో వారాంతపు సంత రూ.5 లక్షల 59,010/ పలికింది. శుక్రవారం ఉదయం 10:30 గంటలకు కందుకూరు గ్రామ పంచాయతీ కార్యాయంలో ప్రత్యేక అధికారి బి.సరిత సమక్షంలో వేలం పాట నిర్వహించారు. కందుకూరు గ్రామానికి చెందిన కొమ్మగళ్ళ యాదగిరి అధిక ధర పాడి వేలం దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి గీత, పంచాయతీ కార్యదర్శి వి.సురేందర్ గౌడ్,సింగిల్‌విండో డైరెక్టర్ సురసాని శేఖర్‌రెడ్డి, కారోబార్లు శ్రీధర్‌రెడ్డి, కె.బాల్‌రాజ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆహార భద్రతా ఉల్లంఘనలపై ఆకస్మిక తనిఖీలు

- సూర్య మసాలా – స్పైసెస్ పరిశ్రమపై టాస్క్ ఫోర్స్ దాడులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 21)ః తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ఆదేశాల మేరకు, రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ బృందం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. టాస్క్ ఫోర్స్ టీం హెడ్, జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి. జ్యోతిర్మయి ఆధ్వర్యంలో ఫుడ్ ఇన్స్పెక్టర్లు పి. రోహిత్, ఎస్. శ్రీషిక, పి. స్వాతి, ఎన్. జగన్నాథ్‌లతో కూడిన బృందం ఈ తనిఖీల్లో పాల్గొంది. ఈ క్రమంలో, కిష్టాపూర్ షామీర్‌పేట సర్వే నెం. 819లో గల హైదరాబాద్ ఫుడ్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (సూర్య మసాలా – స్పైసెస్) పరిశ్రమపై శుక్రవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఆహార భద్రతా నిబంధనలకు విరుద్ధంగా అనేక లోసుగులు బయటపడ్డాయి. ఉత్పత్తి కేంద్రంలో శుభ్రత లోపించడం, మెష్ విండోస్ దెబ్బతినడం వల్ల చెక్కముక్కలు నిల్వ ఉత్పత్తుల్లో పడిపోవడం, బూజు పట్టిన పైకప్పు, స్పైడర్ వెబ్స్ వంటి అనేక అపరిశుభ్ర పరిస్థితులు గమనించారు. ముడి పదార్థాల్లో కీటకాలు, పురుగులు ఉన్నతంగా గుర్తించారు. ఫంగస్ పట్టిన ప్లాస్టిక్ కంటైనర్లలో పికిల్స్, అల్లం-వెల్లుల్లి పేస్ట్ వంటివి నిల్వ చేయడం, రికార్డుల నిర్వహణ లోపించడం వంటి అనేక అంశాలపై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ తనిఖీలో రూ. 3 లక్షల 3 వేల విలువైన 46.75 క్వింటాళ్ల సెమి ప్రాసెస్డ్ ఫుడ్ పదార్థాలను సీజ్ చేసి, వాటిలో లోపభూయిష్ట నమూనాలను ల్యాబ్‌కి పంపించారు. వాడుక తేదీలను



పొందుపరచకపోవడం, అధిక దుర్వాసన వంటి కారణాలతో కొన్ని పదార్థాలను ధ్వంసం చేశారు. తుప్పు పట్టిన యంత్రాలతో తయారీ కొన సాగుతున్నట్టు గుర్తించి సంబంధిత సంస్థకు నోటీసులు జారీ చేశారు. అనుమానిత పదార్థాలపై పరీక్షలు నిర్వహించి, కల్తీ నిరూపితమైతే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారం అందించాలనే లక్ష్యంతో ఆహార భద్రతా నిబంధనలను తప్పక అమలు చేయాలని సూచించారు. నిబంధనలు పాటించని వ్యాపారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, అవసరమైతే పరిశ్రమలను సీజ్ చేస్తామని ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్ వి. జ్యోతిర్మయి స్పష్టం చేశారు.



# మనోహర్‌రెడ్డి సహకారంతో రూపు రేఖలు మారుతున్న గ్రామాలు

- తట్టెపల్లిలో రూ20 లక్షల సీసీ రోడ్డు పనులు ప్రారంభం చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపాల్



పెద్దేముల్ మండల తట్టెపల్లిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపాల్

పెద్దేముల్ , మేజర్‌న్యూస్(మార్చి **21**): తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో గ్రామాలు రూపు రేఖలు మార బోతున్నాయని పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపాల్ అన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండల తట్టెపల్లి గ్రామంలో రూ. 20 లక్షల ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో మంజురైన సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనల్లో జరుగని అభివృద్ధి కాంగ్రెస్ పాలనలో జరుగుతుందన్నారు. మాట ఇస్తే తప్పని మనషి మన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అని గుర్తు చేశారు. త్వరలో పెద్దేముల్ మండలానికి ఎమ్మెల్యే సహకారంతో మరిన్ని నిధులు రాబోతున్నాయని తెలియచేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హమి ప్రకారం గ్రామాలల్లో అభివృద్ధి పనులు దశల వారిగ పనులు చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా అవసరం ఉన్న గ్రామాలకు మెదటి ప్రాదాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. మనోహర్‌రెడ్డి చోరువతో గ్రామాలు, పల్లెలు రూపురేఖలు మారబోతున్నాయన్నా రు. మాట ఇస్తే తప్పకుండా పని చేసే నాయకుడు మన ఎమ్మెల్యే అన్నారు. పెద్దేముల్ మండలానికి ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వార పెద్ద ఎత్తున నిధులు మంజురయ్యాయని తెలియచేశారు. జిల్లాలోని వెనుక బడిన తాండూరు ప్రాంత అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పల్లెల్లో ఉన్న సమస్యలను ఒక దాని వెంబడి ఒకటి తీర్చటం జరుగుతుందన్నారు. ప్రతి పల్లెను అభివృద్ధి చేయాలన్న ఉద్దెశంతో ప్రతి గ్రామంలో లక్షల రుపాయలతో సీసీ రోడ్లు పనులు ప్రారంభం అయ్యాయని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు శంకర్ నాయక్, డీసీసీబీ జిల్లా మాజీ డైరక్టర్ నారాయణగౌడ్, మాజీ ఉప సర్పంచ్ కిష్టప్ప, గ్రామ కమిటి అధ్యక్షులు నర్సిములు, సీనియర్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు సాబేర్, కోటపల్లి ఏఎంసీ డైరక్టర్ చంద్రప్ప ,పంచాయతి కార్యదర్శి గోపాల్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మోహిజోద్దిన్, ప్రభు పటేల్, రాంజీ నాయక్, మోహన్ నాయక్, పీఏసీఎస్ డైరక్టర్ హన్మంతుతో పాటు గ్రామ ప్రజలు తదితరులు పాల్గోన్నారు.

# ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని అలవర్చుకోవాలి

- గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి



చౌడాపూర్, మేజర్ న్యూస్ (మార్చి 21)ః చౌడాపూర్ మండల పరిధిలోని మరికల్ గ్రామంలో శుక్రవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పెద్దలతో కలిసి ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...ప్రతీ సంవత్సరం వేసవి కాలంలో మంచి నీటి వితరణ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని గ్రామస్తులను అభినందించారు. సేవ చేయడంలో పరమానందం ఉంటుందని, ప్రతీ ఒక్కరూ సేవాభావాన్ని అలవర్చుకోవాలని అన్నారు. గ్రామ పెద్దలు, యువత అందరూ ఏదో ఒక రూపంలో సేవ చేయడం అలవర్చుకోవాలని అన్నారు. స్వామి వివేకానందుడు అన్నట్టుగా మానవ సేవయే మాధవ సేవ అని, ఎలాంటి స్వార్థం లేకుండా అభాగ్యులకు అనాథలకు అదే విధంగా సమాజంలో నిస్సహాయ స్థితిలో ఉన్నవారికి ఏ రూపంలో సహాయం చేసిన ఎంతో గొప్పదని అన్నారు. ఎన్నో గ్రామాల నుండి వచ్చే ప్రజలు నీటి కోసం ఇబ్బందులకు గురవుతున్న తరుణంలో వాటిని అధిగమించాలని వారు సేవ చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు నర్సింహా రెడ్డి,దామోదర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామ్మోహన్ శర్మ, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ తవ్వకాలకు పాల్పడే వారిపై చర్యలు...

- మైనింగ్ ఏడి సత్యనారాయణ



తాండూర్ రూరల్,మేజర్ న్యూస్ (మార్చ్ 21):అక్రమ తవ్వకాలకు పాల్పడే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తాండూర్ మైనింగ్ ఏడి సత్యనారాయణ హెచ్చరించారు. శుక్ర వారం తాండూరు మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 72 అక్రమ మైనింగ్ కొనసాగిస్తు న్నారని తుకారం ఇచ్చిన పిర్యాదు మేరకు శుక్రవారం మైనింగ్,రెవెన్యూ శాఖ అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించారు ఏడి సత్యనారాయణ మాట్లాడుతూ...ఎంతటివారైనా సరే అక్రమ తవ్వకాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరినీచారు. మైనింగ్ లీజు ఉన్న వారే గనుల తవ్వకాలు చేయా లని, అక్రమంగా తవ్వితే చర్యలు తప్పవన్నారు. ఒకచోట లీజు పొంది మరోచోట తవ్వకాలు చేసినా వాటిని గుర్తించి సర్వే చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ గోపి,మైనింగ్ లక్ష్మీనారాయణ, రెవిన్యూ సర్వేర్ మహేష్, గ్రామస్తులు మహేందర్ రెడ్డి, చిరంజీవి, అరవింద్ రావు, యువకులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు

- 15 మంది గైరాజరు..
- ఎంఈఓ వెంకటయ్య వెల్లడి



తాండూర్ రూరల్, మేజర్‌న్యూస్(మార్చి 21)ః తాండూరు మండల పరిధితో పాటు తాండూరు పట్టణంలోని 13 సెంటర్లలో పదవ తరగతి పరీక్షలకు ఎలాంటి ఆటంకం కలవకుండా విద్యార్థులకు అన్ని ఏర్పాట్లు చేశామని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా కొనసాగాయని ఎంఈఓ వెంకటయ్య పేర్కొన్నారు. పదవ తరగతి పరీక్ష రాస్తున్న 2271 మంది విద్యార్థులకు 15 మంది విద్యార్థులుగైరజారు కాగా 2267 మంది విద్యార్థులు పరీక్షను ప్రశాంతంగా కొనసాగించారు. విద్యార్థులు కరణ్ కోన్ ప్రభుత్వ పాఠశాలలో ఇద్దరూ, మల్కాపూర్ హైస్కూల్లో ఇద్దరు, వి బి హెచ్ ఎస్ లో ముగ్గురు, సెండ్ మార్ఫ్ లో ఒకరు, నలందరూ ఇద్దరూ, శిశు మందిర్ లో ఒక్కరు, శివసాగర్ ముగ్గురు ఫస్ట్ లైన్‌లో ఒకరు విద్యార్థులు గైరాజాలు అయ్యారని తెలిపారు. విద్యార్థులకు కావాల్సిన మంచినీటి సౌకర్యం ఫ్యాన్లను అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.

## తాండూరులోని ఎఆర్‌టి సెంటర్‌లో నూతన డ్రగ్ ఔషదం ప్రారంభం

- సద్వినియోగం చేసుకోవాలి
- డిఏంహెచ్ఓ రవీంద్ర యాదవ్ వెల్లడి



తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 21)ః తాండూరు పట్టణంలోని ఎఆర్‌టి సెంటర్‌లో శుక్రవారం నాడు అధికారులు నూతన డ్రగ్ ఔషదంను ప్రారంభించారు. హెచ్ఐవి వ్యాధి గ్రాస్థులకు ఉపయెగించే నూతన ఔషదంను డిప్యూటీ డిఏంహెచ్ఓ రవీంద్ర యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హెచ్ఐవి వ్యాధి గ్రాస్థులకు టీబి వ్యాధి సో కాకుండా గతంలో ఆరు నెలల పాటు మందులు వాడాల్సి ఉండేదాని ప్రస్తుతం ఈ యెక్క డ్రగ్ ఆరు హెచ్ పి (600ఏం జీ )మందు వలన 28రోజులకే కుదించడం జరిగింది అని అన్నారు. టీ బి సోకకుండా 6హెచ్ పి ఇవ్వడం జరుగుతుంది అని దింతో టీబి సోకాదు అని రోగులు ఎవరు కూడా బయపడవల్సిన అవసరం లేదు అని చెప్పారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ సమీా వుల్లా, పార్మాసిస్ట్లు రమేష్, రవి కుమార్, స్టాఫ్ నర్సు లు, సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

శనివారం
22 మార్చి 2025

# వట్టినాగులపల్లిలో అక్రమ నీటి వ్యాపారాన్ని అడ్డుకునేదెవరూ..!

**– ఫిర్యాదులు చేసినా పట్టించుకోని అధికారులు – గండిపేట్ మండల తహశీల్దార్‌కు విన్నవించిన బీఆర్ఎస్ నాయకులు బక్కని సాయికుమార్**



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 21): గండిపేట్ మండల పరిధిలోని నార్సింగి మున్సిపాలిటీ వట్టినాగులపల్లిలో అక్రమ నీటి వ్యాపారం అడ్డగోలుగా కొనసాగుతుంది. ఈ అక్రమ నీటి వ్యాపారం కారణంగా రైతులపాలిట శాపంగా మారింది. ఈ ప్రాంతం ఐటీ కంపెనీల పరిసర ప్రాంతాల్లో ఉండటం కారణంగా చుట్టూ ఆకాశాన్ని తాకే పెద్ద పెద్ద భవనాలు ఉన్నాయి. అందులో నివసించే వారికి సరిపోను నీటి సరఫరా లేకపోవడంతో చుట్టుపక్కల ఉండే గ్రామాల్లో సరఫరా చేస్తున్న నీటి వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. స్థానికంగా నివసించే వారికి నీటి సరఫరా పేరుతో చుట్టుపక్కల గ్రామాల్లో వ్యవసాయ భూముల్లో అడ్డగోలుగా బోరుబావులను వేసి అక్రమ నీటి దందా చేస్తున్నారు. ఒక్కో ట్యాంకర్ 10 వేల లీటర్ల నీటికి 4 వేల నుంచి 5 వేల వసూలు చేస్తున్నారు. ప్రతి రోజు ఒక బోరు బావి నుంచి వందల సంఖ్యలో ట్యాంకర్లను సరఫరా చేసి లక్షల రూపాయలు సంపాదిస్తున్నారు. నార్సింగి మున్సిపల్ పరిసర ప్రాంతాలు నీటి ఎద్దడి తీవ్రంగా ఉండటం కారణంగా ఎంత ఖర్చైనా పరవాలేదు అనుకొని నీటి ట్యాంకర్లను ఆశ్రయిస్తున్నారు. ప్రజల అవసరాలు అదునుగా చేసుకొని అక్రమ నీటి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. నీటి వ్యాపారస్తుల ధన దహానికి భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని వట్టినాగులపల్లి గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని గండిపేట్ మండల తహశీల్దార్ కార్యాలయంలో పలుమార్లు ఫిర్యాదులు చేసినా అధికారులు మాత్రం అక్రమ నీటి వ్యాపారస్తులు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి వ్యాపారస్తులకు అండగా నిలుస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా వట్టినాగులపల్లిలో నీటి కొరతతో తల్లిడిల్లుతుంది.

## అక్రమ నీటి వ్యాపారాన్ని అడ్డుకోవాలి

**– బీఆర్ఎస్ పార్టీ నాయకులు బక్కని సాయికుమార్**



వట్టినాగులపల్లిలోని అక్రమ నీటి వ్యాపారాన్ని అధికారులు వెంటనే అడ్డుకోవాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు బక్కని సాయికుమార్ డిమాండ్ చేశారు. వట్టినాగులపల్లిలో అక్రమ నీటి వ్యాపారం కారణంగా చుట్టుపక్కల రైతుల పంట పొలాలకు నీరు లేక ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పంట పొలాల్లో బోర్లను వేసి నీటి వ్యాపారం చేస్తున్నారని, వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పలుమార్లు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. రెవెన్యూ అధికారులు స్పందించని ఎడల కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.

# శ్రీ శారదంబ,లక్ష్మీనరసింహ స్వాముల... ప్రసాద వితరణ

**★రెండో రోజున సప్తమ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి**



బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 21): కలుశ పూజ పూర్వాంగా అభిషేకంతో మొదలైన రెండో రోజున శ్రీ శ్రీ మహా స్వామి వారి కరకమలములచే కలశాభిషేక మహా పూజలో సద్గురువుల అనుగ్రహభాషణంతో ప్రసాద వితరణ జరిగాయి. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ ఓల్డ్ గాయత్రి నగర్ 20 వ డివిజన్లో శ్రీమజ్జగద్గురు ఆదిశంకరాచార్య శ్రీ శ్రీ స్వయంప్రకాశ సచ్చిదానంద సరస్వతి మహా స్వామి వారి ఆధ్వర్యంలో రెండో రోజులో భాగంగా శ్రీ శారదా లక్ష్మి నరసింహస్వామి దేవాలయ సప్తమ వార్షిక బ్రహ్మోత్సహాలలో కలశ పూజ పూర్వంగ అభిషేకం శ్రీశ్రీ మహాస్వామివారి కరకమలములచే బ్రహ్మకళాకాభిషేక మహా పూజ మహా మంగళ హారతి రాధశుద్ధి సుముహూర్తం లో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దివ్య రాధారోహత్సవం లో శ్రీమజ్జగద్గురు ఆదిశంకరాచార్య శ్రీ శ్రీ స్వయంప్రకాశ సచ్చిదానంద సరస్వతి మహా స్వామి వారితో పాల్గొన్న, పురాణ ప్రవచన కర్త బ్రాహ్మశ్రీ కురవి గోపి కృష్ణ శర్మ లచే ప్రసాద వితరణ జరిగిందన్నారు. ఈ ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షులు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బి. రాజేశ్వర్ రెడ్డి, ప్రధాన అర్చకులు దీక్షితులు సత్యానారాయణరెడ్డి, కిషోర్ రెడ్డి, వెంకటేష్, భాస్కర్ రెడ్డి బి. మధుకర్ రెడ్డి, శ్రవణ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బాలస్వామి, మల్లారెడ్డి, ఈ వీ సత్యనారాయణ, ఐ.భాస్కర్ ఆలయ కమిటి నెంబరైనా వంటేరు నర్సింహ్మ రెడ్డి 20వ డివిజన్ అధ్యక్షులు భారత రాష్ట్ర సమితి పార్టీ ఇన్చార్జికే అనంతరం వేద పండితులచే మెమేంట్ అందుకున్నారు.



# రాజీవ్ యువ వికాసంకు రేషన్‌కార్డుల సమస్య లేకుండా చూడాలి

**ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్‌ను కలిసి విన్నపించిన కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 21): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు నిరుద్యోగులు, యువతకు ఇచ్చిన హామి మేరకు రాజీవ్ యువ వికాసం పథకానికి శ్రీకారం చుట్టిన నేపథ్యంలో ఈ పథకం ద్వారా లబ్ధిపొందేందుకు కొత్త రేషన్‌కార్డుల సమస్య ఆటంకంగా మారుతున్నట్లు కాంగ్రెస్ ఎస్సీసెల్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, సుద్ధపల్లి మాజీ సర్పంచ్ గ్యార నర్సింహ్మ తెలిపారు. గత పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఒక్క కొత్త రేషన్‌కార్డు మంజూరుకాకపోవడంతో వేలాదిమంది వేరు కాపురాలు ఉంటున్నప్పటికి రేషన్‌కార్డుల్లో మాత్రం వారి తల్లిదండ్రుల కార్డుల్లోనే నమోదై, మరికొందరికి అసలు కార్డులే లేకపోవడంతో యువ వికాసానికి దరకాస్తు చేసుకోవడంలో ఇబ్బందులు తలెత్తుతున్నట్లు తెలిపారు. ఈమేరకు శుక్రవారం కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షులు పంది పెంటయ్యతో కలిసి తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతంను హైద్రాబాద్ మాసబ్‌ట్యాంక్‌లోని ఆయన చాంబర్‌లో కలిసి మర్యాదపూర్వకంగా సత్కరించి రాజీవ్‌యువ వికాసంకు దరకాస్తు చేసుకుంటున్న నిరుద్యోగుల ఇబ్బందులు వివరించి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళాలని కోరినట్లు గ్యార నర్సింహ్మ వివరించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం తొందరలోనే కొత్త రేషన్‌కార్డులు జారీ చేస్తున్న నేపథ్యంలో రాజీవ్‌యువ వికాసం పథకానికి రేషన్‌కార్డుతో నిమిత్తం లేకుండ నిరుద్యోగ అభ్యర్థులందరికి మేలు చేకూరేలా చూడాలని కోరడం జరిగిందని వివరించారు.

# బీజేపీ రంగారెడ్డి జిల్లా రూరల్ అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన బీజేఎంసీ నాయకులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 21): భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా రూరల్ అధ్యక్షులుగా పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ సారధ్యంలో బీజేపీ మరింత బలోపేతం కావడం ఖాయమని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ నాయకులు, కార్యక ర్తలు అన్నారు. శుక్రవారం కార్పోరేషన్ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో పంతంగి రాజ్ భూపాల్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. బీజేపీ పార్టీ రాష్ట్రంలో రోజురోజుకు బలోపేతం అవుతుందన్నారు. కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీలకు ప్రత్యామ్నాయంగా ప్రజలు బీజేపీని చూస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ అన్ని స్థానాలను కైవసం చేసుకొని గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీలో కష్టపడి పని చేసిన వారికి తప్పక పదవులు దక్కడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తపాల బీమాను సద్వినియోగం చేసుకోండి

**– వనపర్తి పోస్టల్ సూపరింటెండెంట్ భూమన్న**



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చ్ 21)కుటుంబాలకు కొండంత అండను ఇచ్చే తపాల బీమాను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వనపర్తి పోస్టల్ సూపరిండెంట్ భూమన్న కోరారు. శుక్రవారం ఆమనగల్లు బస్టాండ్ లో ఆయన ప్రమాద బీమా క్యాంపు ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోస్టల్ శాఖ ద్వారా 345 రూపాయలకు ఐదు లక్షలు, 565 రూపాయలకు 10 లక్షలు, 755 రూపాయలకు పదిహేను లక్షల వ్యక్తిగత భీమా కల్పిస్తున్నట్లు వివరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం భీమా చేసిన వారికి ఆయన పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో పోస్టల్ బ్యాంకు అకౌంట్ మేనేజర్లు రాజశేఖర్, మిర్జా మౌజం, సిబ్బంది పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా బిజెపి రూరల్ అధ్యక్షులు పతంగి రాజ భూపాల్ గౌడ్‌కు సన్మానము



జిల్లేడు– చౌదరి గూడెం. మేజర్ న్యూస్:( మార్చి.21):. మండల కేంద్రానికి చెందిన మాజీ జ్పెటీసీ. రాష్ట్ర చేనేత కన్వీనర్ మచ్చ సుధాకర్ రావు, పాలమూరు విష్ణు వర్ధన్ రెడ్డి రాష్ట్ర బి జే పి కార్యవర్గ సభ్యులు శుక్రవారము నాడు రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షుడిగా నియమకమైన పతాంగి రాజ భూపాల్ గౌడ్ ను మర్యదపూర్వకంగా కలసి చేనేతల గుర్తు నులుధరపు దండ తో, శాలువా కప్పి సన్మానము చేశారు. అనంతరము మచ్చ సుధాకర్ రావు మాట్లాడుతూ బి జే పి రాష్ట్ర అధిష్టానం బి సి లకే ప్రాధాన్యము ఈ చిందని ఆయన అన్నారు. షాద్ నగర్ నియోజక వర్గ ము లో నీ అన్ని మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు. బి జె పీ సామాన్య కార్యకర్తలను మరియూ కష్టపడి పనిచేసిన వారి కి ప్రత్యేక గుర్తింపు ఇస్తుందని అనడానికి బి జే పి రాష్ట్ర అధ్యక్ష పదవి ఇచ్చి బి సి లకు పెద్ద పీట వేసిందంటే మరొక్కమారు రుజువు అయిందని సు దకర్ రావు అన్నారు. వీరి సారధ్యంలో పార్టీని మరింతబలోపేతం చేస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత విభాగం గన్నాల చెంద్ర శేకర్. ఎస్టీ సెల్ మోహన్ సింగ్. ఇష్ణాతి శ్రీనివాస్. గణేశ్. మహేందర్ రెడ్డి. తాడురి రమేశ్. బాల్ రెడ్డి. మంగలి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను

# 31 వరకు క్రమబద్ధీకరణ 100% పూర్తి చేయాలి

● జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సుధీర్

వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 21)ః ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను ఆమోదించే వాటికి మార్చి 31 వరకు క్రమబద్ధీకరణ చేసుకుంటే చెల్లించాల్సిన రుసుములో 25% మినహాయింపు ఉంటుందని, మార్చి 31 వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాలని జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్ అన్నారు. శుక్రవారము హైదరాబాద్ నుండి ప్రిన్సిపాల్ సెక్రటరి దానం కిషోర్ జిల్లా కలెక్టర్ లకు ఎల్ఆర్ఎస్ ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను ఆమోదించే వాటికి మార్చి 31 వరకు క్రమబద్ధీకరణ 100% పూర్తి చేయాలనీ, చెల్లించాల్సిన రుసుములో 25% మినహాయింపు ఉంటుందని, అర్బన్, రూరల్, గ్రామా పంచాయతిలలో లేఅవుట్ రేగులరైజేషన్ 25 % స్కీంపై అవగాహనా కలిపించుకొని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమబద్ధీకరణ చేసుకోవా లని, మార్చి 31 వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాలని అన్నారు. జిల్లా నుండి విసి హాలు నుండి జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్ పాల్గొని మాట్లాడుతూ ఇప్పటి వరకు ఎల్ ఆర్ ఎస్ అప్లికేషన్ లు 36995 వచ్చా యని, 1130 ఫ్రీ పెయి డ్ చేయడం జరిగిందని, మిగతా వాటిని నెల 31వరకు పూర్తి చేస్తామని అన్నారు. వీడియో కాన్ఫరెన్సులో జిల్లా పంచాయతి అధికారి జయసుధ, మున్సిపల్ కమిషనర్లు జాకీర్ అహమ్మద్, విక్రం సింహ రెడ్డి, వెంక టయ్య, టిపిఓ వేనుగోపాల్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ సెక్రటరీ దానం కిషోర్

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

● సీఎం, డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మార్చి 21)ః ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని పిఏసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చిత్రపటానికి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో క్షిరాభిషేకం చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సబ్బండ వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత కృషి చేస్తుందని అన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగులందరికీ రాజీవ్ యువ వికాసం పేరుతో 6వేల కోట్లతో బడ్జెట్ కేటాయించడం జరిగిందనీ అన్నారు. పరిగి సాగునీటి ప్రాజెక్టులు కొరకై ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బడ్జెట్ కేటాయించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం దళిత బంధు పేరుతో మోసం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం సబ్బండ వర్గాలకు న్యాయం చేసే బడ్జెట్ ను అందించింది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు శివరాం నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగయ్య ముదిరాజ్, మండల నాయకులు నరసింహ నాయక్, వినోద్ కుమార్, అంబు, వంశి రెడ్డి, జలీల్, సురేష్, శ్రీనివాస్ నాయక్, ఐలగారి కృష్ణయ్య, బాబు, తదితరులు పాల్గొన్నారు.

# మామిడి - వేసవిలో జాగ్రత్తలు...

● జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి (ఇంచార్జి) కమల

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మార్చి 21)ఃవేసవిలో మామిడి పంట కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి (ఇంచార్జి) కమల పలు సలహాలు,సూచనలు చేశారు.తెలంగాణలో వేసవి ఉష్ణోగ్రతలు పెరుగుతుండటం వలన మామిడి తోటల యజమానులు వారి తోటలలో డ్రిప్పు పైపుల సహాయంతో ఒక్కో చెట్టుకి 6 నుంచి 8 డ్రిపర్లను ఉపయోగించి రోజుకి 3 గంటల పాటు నీళ్ళను విడిచిపెట్టాలన్నారు.నీటి పారుదల ఉదయం ఒక గంటన్నర తిరిగి సాయంత్రం ఒక గంటన్నర ఇచ్చినట్లయితే మట్టిలో తేమ శాతం నిలకడగా ఉండి చెట్లు వేసవిలో ఆరోగ్యంగా ఉండడానికి దోహదపడుతుందని తెలిపారు. డ్రిప్పర్లను చెట్టు కాండానికి 1.5 మీటర్ల దూరంలో అమర్చాలన్నారు.పది సంవత్సరాల కంటే ఎక్కువ వయసు ఉన్న మామిడి చెట్లకి 500 గ్రాముల యూరియా మరియు 500 గ్రాముల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ అందించటం వలన మామిడి కాయలు బాగా వస్తాయని ఆమె తెలిపారు. ఫిప్రోనేల్ 2ఎంఎల్ ని ఒక లీటరు నీటిలో కలిపి స్ప్రే చేయడం వలన తామర పురుగుల బెడద నుంచి మామిడి పంటను కాపాడుకోవచ్చునని అన్నారు. తేనె మంచు పురుగు నివారణ కొరకు బప్రొఫెజిన్ 1.5 మిలీ. 1 లీటరు నీటికి కలిపి పిచికారి చేయవచ్చు అని తెలిపారు.మామిడి పిందె నుండి నిమ్మకాయ సైజులో ఉన్నపుడు ప్లానోఫిక్స్ 1 మి లీ 4.5 లీటరు నీటిలో కలిపి పిచికారి చేయడం వల్ల కాత రాలడం నివారించవచ్చునని వెల్లడించారు.



మామిడి పంటను పరిశీలిస్తున్న జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి కమల.

# నేడు జుంటుపల్లి శ్రీసీతారామచంద్ర స్వామి దేవస్థానంలో

# టెంకాయలు లడ్డు ప్రసాదము పులిహోర వేలం

యాలాల మేజర్ న్యూస్ (మార్చ్ 21)ః మండలం పరిధిలోని జుంటుపల్లి శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు(జాతర) పురస్కరించుకొని టెంకాయలు లడ్డు ప్రసాదము పులిహోర వేలం బహిరంగ వేలం తేదీ 22-03-2025 శనివారం నిర్వహిస్తున్నట్లు ఆలయ చేర్మెన్ జె శ్యాంసుందర్ రావు, ఆలయ మేనేజర్ రాజేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... శ్రీరామనవమి జాతరకు టెంకాయలు అమ్ముకొనుటకు డిపాజిట్ రూ 15,000,లడ్డు ప్రసాదం పులిహోర అమ్ముకొనుటకు ముందుగానే డిపాజిట్ రూ15,000 వేలం పాట దక్కించుకున్న వారు 75% డిపాజిట్ వెంటనే చెల్లించాలి అగ్రిమెంట్ పేపరు బ్లాక్ చెక్కు ఇవ్వగలరు మిగతా వివరాలు దేవస్థానం వారిని సంప్రదించగలరు ఫ్యామిలీ ఫౌండర్ సభ్యుల సహకారంతో నిర్వహిస్తున్నారు.



# ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు

● పరీక్ష కేంద్రాలను పరిశీలించిన తహసీల్దార్



పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్

కొడంగల్, మార్చి 21 (మేజర్ న్యూస్): పదో తరగతి వార్షిక పరీక్షలు మొదటి రోజు శుక్రవారం ప్రశాంతంగా కొనసాగాయి. కొడంగల్ పట్టణంలో ఏర్పాటు చేసిన నాలుగు పరీక్షా కేంద్రాల్లో మొత్తం 919 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 912 మంది హజరయ్యారు. కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్ కుమార్ ఎస్సై జీవీ.సత్యనారాయణతో కలిసి స్థానిక జిల్లా పరిషత్ బాలుర, బాలికల పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల్లో వెంటిలేషన్, విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్‌లు, తాగునీటి వసతి తదితర మౌలిక సదుపాయాలు ఉండే విధంగా నిర్వాహకులు శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు ఉండాలన్నారు. విద్యార్థులు ఎలాంటి వత్తిడికి గురి కాకుండా ఏకాగ్రతతో పరీక్షలు రాయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల దగ్గర పోలీసులు 144 సెక్షన్ అమలుతో బందోబస్తు ఏర్పాటు చేశారు.

# సిసి రోడ్డు, డ్రైనేజీ పనులు ప్రారంభం



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (మార్చి 21)ః మండలం లోని చెల్లాపూర్ గ్రామంలో సిసి రోడ్డు మరియు డ్రైనేజీ పనులను సీఆర్ఆర్ నిధుల నుండి 5లక్షల రూపాయలతో కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి వాడ మురికి నీరు లేకుండా అభివృద్ధి పథంలో నడిపేందుకు కాంగ్రెస్ పార్టీ పని చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శరణయ్య మాజీ సర్పంచ్ కిష్టమ్మ బాల్ రాజ్, పంచాయతీ సెక్రటరీ వెంకటేష్, అల్లపురం రమేష్.రాజ్ న్యూస్ రీపోటర్ శేఖర్.కోలుముల శ్యామప్ప, యు నర్సింలు, శివానోళ్ల భాస్కర్, మాజీ వార్డ్ మెంబెర్ సుంకరి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు ఎం.రాఘువేందర్. సూర్య రీపోటర్ శ్యామ్ సుందర్, మాల వెంకటప్ప. కె నర్సింలు.గడ్డం రాములు. చింతకాయల సుదర్శన్. మాల రాములు, కోలుముల రాజు, కోస్గి రమేష్, మాల హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పది పరీక్షలు



పరీక్ష కేంద్రంలో విద్యార్థులను తనిఖీ చేస్తున్న ఉపాధ్యాయులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మార్చి 21)ః కుల్కచర్ల మండల వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. కుల్కచర్ల మండలంలో 4 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. తొలి రోజు తెలుగు పేపర్‌కు 778 మందికి గాను 773 మంది విద్యార్థులు హాజరైనట్లు మండల విద్యాధికారి హాబిబ్ అహ్మద్ తెలిపారు. అధికారులు ఎప్పటికప్పుడు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేస్తూ పకడ్బందిగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# పదవ తరగతి పరీక్షలపై ప్రత్యేక దృష్టి

**● కలెక్టర్ గౌతం ● పరీక్షా కేంద్రాల్లో తప్పనిసరిగా మౌలిక సదుపాయాలు కల్పించాలి**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 21)ః మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ శుక్రవారం నుండి ప్రారంభమైన పదవ తరగతి పరీక్షల నిర్వహణను పరిశీలించారు. జిల్లాలోని దుండిగల్ మండలంలోని మల్లంపేటలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్షల నిర్వహణను ప్రత్యక్షంగా పరిశీలించారు. పరీక్షల గదుల్లో తిరిగి విద్యార్థులు ఎలా రాస్తున్నారో పరిశీలించిన కలెక్టర్, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకూడదని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు తాగునీరు, లైట్లు, ఫ్యాన్లు వంటి మౌలిక సదుపాయాలపై ఎంఈఓను ప్రశ్నించి సమాచారం తెలుసుకున్నారు. పరీక్షలు పూర్తయ్యే వరకు పకడ్బందీగా పర్యవేక్షణ చేపట్టి, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా చూడాలని సూచించారు. స్కూల్‌లోని లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్, విద్యార్థుల సంఖ్య గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోటరీ క్లబ్ ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌లో ఎన్ని కంప్యూటర్లు ఉన్నాయో, ఇన్‌స్ట్రక్టర్ ఉన్నారో తెలియజేయాలని చెప్పారు. ప్రతి సెక్షన్‌కు వారానికి రెండు కంప్యూటర్ క్లాసులు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ వెల్లడించారు. అనంతరం శామీర్ పేట మండలంలోని తూంకుంటలో గల జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించిన కలెక్టర్, పరీక్షలు జరుగుతున్న తరగతి గదుల్లో విద్యార్థులపై తనిఖీ చేసి, స్కూల్ యాజమాన్యాన్ని వివిధ అంశాలపై అడిగి వివరాలు తీసుకున్నారు. ఈ పరిశీలనలో దుండిగల్ తహసీల్దారు మతీన్, శామీర్ పేట తహసీల్దారు యాదగిరిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# దారంతా గుంతలే- ప్రయాణం నరకం

**● రోడ్డు బాగు చేయండి సారు**
**● బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు రాజు**



పూడూర్ మేజర్ న్యూస్ (మార్చి 21)ః కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్న కనీసం రోడ్లు కూడా వేలేకపోతున్నారని బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు రాజు అన్నారు. మండల పరిధిలోని చేన్గోముల్ నుంచి మన్నెగూడ వరకు వెళ్లే బీటీ రోడ్డు గుంతలు గుంతలుగా మారిందని తెలిపారు. ఈ దారి గుండా రేగడి మామిడిపల్లి, బార్లపల్లి, చేన్గోముల్,. మేడిపల్లి, కుత్బుల్లాపూర్,. కంకల్ అటూ లాల్పడు వరకు ప్రజలు ఈ రోడ్డు మార్గాన్ని ప్రయాణిస్తుంటారని తెలిపారు ప్రతిరోజు విద్యార్థులు రైతులు టూ-వీలర్, ఆటోలలో ప్రయాణం చేయాలంటే నరకంగా ఉందని వాపోయారు సందర్భంగా ఆయన మాట్లాడు తూ... పార్టీలు అధికారాలు మారాయి కానీ గ్రామాల రూపురేఖలు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం సాంక్షన్ చేసిన పనులకు కొబ్బరికాయలు కొడుతూ నాయకులు కాలక్షేపం చేస్తున్నారని అన్నారు.



గుంతలమయమైన రోడ్డు..

రోడంత గుంతలు కల్వట్ల దగ్గర పెద్ద పెద్ద రంధ్రాలుతో ప్రయాణ సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. నాయకులు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని సూచించారు. పార్టీలు అధికారం కోసం నోటికి వచ్చిన హామీలు ఇచ్చారని మండిపడ్డారు. ఆటో యూనియన్ తరపున గతంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. నాయకులు అధికారులు త్వరితగతిన రోడ్డు బాగు చేయాలని కోరారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచంద్ రెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మార్చి 21): కడ్తాల్ పట్టణంలోని ఎంబీఏ గార్డెన్‌లో శుక్రవారం మాజీ కో అప్షన్ సభ్యుడు జహంగీర్ బాబా ఆధ్వర్యంలో రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లిం, మైనార్టీలకు ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ఆలిండియా కాంగ్రెస్ కమిటి కార్యదర్శి, సిడబ్లుసి ప్రత్యేక ఆహ్వానితులు డాక్టర్ చల్లా వంశీచంద్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఆయన ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విరమింపజేశారు. అనంతరం వంశీచంద్‌రెడ్డి మాట్లాడుతూ సర్వమత సారంశం ఒక్కటేనని, మనుషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యుడు శ్రీనివాస్ గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ్మముదిరాజ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు బీక్యానాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బీచ్యా నాయక్, నాయకులు, ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# తాండూరులో ప్రశాంతంగా సాగిన టెన్త్ పరీక్షలు

**● మొదటి రోజు 15మంది గైరాజర్**
**● కేంద్రాలను విజిట్ చేసిన సబ్ కలెక్టర్, డీఎస్పీలు**



టెన్త్ పరీక్ష కేంద్రాల దగ్గరి దృశ్యాలు

తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 21)ః తాండూరు పట్టణంలో మొదటి రోజు ప్రారంభం ఐన పదవ తరగతి పరీక్షలు ప్రశాంతగా కొనసాగినై టౌన్ లో మొత్తం పదమూడు సెంటర్స్ ను ఏర్పాటు చేశారు. శుక్రవారం నాడు జరిగిన మొదటి రోజు ఎలాంటి టెన్షన్ లేకుండా విద్యార్థులు పరీక్షలు రాశారుఉదయం తొమ్మిదిన్నర నుండి పన్నెండున్నర గంటల వరకు పరీక్ష లు రాశారు. చాలా సెంటర్స్ దగ్గర పరీక్ష ల సమయం కన్నా ముందే చేరుకున్నారు కొన్ని సెంటర్స్ లల్లో పదిహేను మంది గైరాజర్ అయ్యారు. వివిధ పరీక్ష ల కేంద్రాలను తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, డిఎస్పి బాల కృష్ణ రెడ్డి, తహసీల్దార్ తార సింగ్, ఎంపీడీఓ విశ్వ ప్రసాద్, విద్యా ది కారి వెంకటయ్య లు విజిట్ చేశారు అన్నీ సెంటర్స్ దగ్గర పోలీస్ బందో బస్తూ ఏర్పాటు చేసినట్లు తాండూరు డి ఎస్ పి బాల కృష్ణ రెడ్డి పేర్కొన్నారు.

# మత్సకారుల నిధులు విడుదల చేయండి

**● ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మంగ వెంకటేశ్**



పోలీస్ స్టేషన్‌లో ముందస్తు అరెస్టైన ముదిరాజులు

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (మార్చి 21): మత్సకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలని తాలుకా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మంగ వెంకటేశ్, యువత అధ్యక్షుడు శ్రీధర్ వర్మ డిమాండ్ చేశారు. శుక్రవారం మత్సకారుల సంక్షేమం కోసం నిధుల కేటాయింపు లేకపోవడాన్ని నిరసిస్తూ అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో షాద్‌నగర్ పట్టణంలో పలువురు ముదిరాజ్ సంఘం నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. తాలుకా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మం గ వెంకటేశ్ మాట్లాడుతూ మత్సకారుల సంక్షేమం కోసం గత ఏడాది కేటయించిన నిధుల నుండి 50 శాతం మాత్రమే ఖర్చు చేశారన్నారు. ముదిరాజ్‌లను బిసి డి నుండి బిసి ఏ కేటగిరిలోనికి చేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మత్సకారులను విస్మరిస్తే రానున్న రోజుల్లో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో కానుగు అనంతయ్య, అందె పైలయ్య, అశోక్, గడ్డమీది రమేశ్, కొండె యాదయ్య, పిట్టల అంజయ్య, కానుగు జంగయ్య, శ్రీను తదితరులున్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదకు ఎంతో అవసరం



సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు ఎంతో అవసరం

బాలాపూర్ మేజర్ న్యూస్ (మార్చి 21): సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు ఎల్లవేళలా ఎంతో అవసరమని బి ఆర్ఎస్ బడంగ్పేట్ అధ్యక్షుడు పేర్కొ న్నారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భీష్మ నగర్ కాలనీకీ చెందిన ఎస్. రాజల క్ష్మి ఆరోగ్యం బాగా లేనందున ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 55,500 రూపాయల ఎల్ఓసి చెక్కును మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురా లు సబితా ఇంద్రారెడ్డి ఆదేశాలనుసారంగా బిఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రామ్ రెడ్డి చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్, బాధితురాలు ఉన్నారు.

# ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు ప్రారంభం



సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న కార్యదర్శి, దామోదర్ గౌడ్

కందుకూరు, మేజర్‌న్యూస్ (మార్చి 21): మాహత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం నిధులతో సీసీ రోడ్డును ప్రారంభించారు. శుక్రవారం కందుకూరు మండలంలోని పులిమామిడి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 5 లక్షలతో పంచాయతీ కార్యదర్శి రాజుగౌడ్, మండల బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు అనేగౌని దామోదర్ గౌడ్‌లు కలిసి సీసీ రోడ్డు ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు బి.శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం

- మేడ్చల్ జిల్లాలో 99.72% హాజరు
- కుత్బుల్లాపూర్‌లో అత్యధికంగా గైర్హాజరు
- జిల్లా విద్యాశాఖ అధికారిణి ఐ.విజయకుమారి



పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన విద్యా శాఖ అధికారిణి విజయ కుమారి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 21)ః జిల్లాలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయని జిల్లా విద్యాశాఖ అధికారిణి ఐ. విజయకుమారి తెలిపారు. శుక్రవారం నిర్వహించిన తొలి రోజు మొదటి భాష పరీక్షకు విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది. జిల్లాలోని 230 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించబడ్డాయి. ఈసారి 47,329 రెగ్యులర్ విద్యార్థులు, 140 ప్రైవేట్ విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా, 47,195 రెగ్యులర్, 113 ప్రైవేట్ విద్యార్థులు పరీక్ష రాశారు. 134 రెగ్యులర్, 27 ప్రైవేట్ విద్యార్థులు గైర్హాజరయ్యారు. మొత్తం హాజరు శాతం 99.72గా నమోదైంది. జిల్లా వ్యాప్తంగా ఉన్న 14 మండలాల్లో కుత్బుల్లాపూర్ మండలంలోనే అత్యధికంగా 41 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ మండలంలోని వివిధ పాఠశాలలలో 8,599 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, వారిలో 51 మంది గైర్హాజరయ్యారు. జిల్లాలో అత్యధిక గైర్హాజరుల సంఖ్య ఇదే మండలంలో నమోదైంది. హస్మత్‌పేట, తూముకుంటా తదితర పరీక్షా కేంద్రాలను జిల్లా విద్యాశాఖ అధికారిణి ఐ. విజయకుమారి స్వయంగా సందర్శించి ఏర్పాట్లను సమీక్షించారు. అన్ని కేంద్రాల్లో పరీక్షలు ఎలాంటి అవాంతరాలు లేకుండా విజయవంతంగా నిర్వహించబడ్డాయని ఆమె తెలిపారు.



# ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్‌లపై ప్రత్యేక దృష్టి

- సిఐ.జి. వెంకట్



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (మార్చి 21)ః మోమిన్ పెట్, మర్పల్లి, నవాబ్ పెట్ మండల ప్రజలకు నేటినుండి ప్రారంభం కానున్న ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లని కొంతమంది వ్యక్తులు ఆసరాగా చేసుకుని అక్రమంగా బెట్టింగ్ కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఇట్టి విషయంపై మోమిన్ పెట్ సీఐ జి వెంకట్ గారు ప్రత్యేక దృష్టి సారించి మోమిన్ పేట్ సర్కిల్ పోలీస్ వారిచే స్పెషల్ టీంలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ క్రికెట్ బెట్టింగ్‌కు అలవాటు పడి ఎంతోమంది తమ కుటుంబాన్ని రోడ్డున పడేలా చేస్తున్నారన్న రు బెట్టింగ్ పాల్పడే వారిని మరియు బెట్టింగ్ నిర్వహించే వారిని టెక్నికల్ మరియు స్పెషల్ టీం లా సహకారంతో గుర్తించి ఇట్టి వ్యక్తులపైన కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్య లు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా కొంతమంది ప్రభుత్వం నిషేధించిన బెట్టింగ్ యాప్లని వినియోగిస్తున్నారని మరియు ఆన్లైన్‌లో బెట్టింగ్ యాప్ ల ద్వారా బెట్టింగ్ కి పాల్పడుతున్నారని ఇటీవల ఇట్టి బెట్టింగ్ యాప్ లని ప్రమోట్ చేసిన వారిపై కేసుల నమోదు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఇట్టి బెట్టింగ్ యాప్ ద్వారా బెట్టింగ్‌కి పాల్పడే వారి పైన కూడా కేసులు నమోదు అవుతాయని సూచించారు. బెట్టింగ్‌కి పాల్పడే వారి యొక్క వివరాలు తెలిసినట్టయితే 100 నెంబర్‌కి గాని, సి ఐ మోమిన్ పేట్ 8712670036 నెంబర్‌కి గాని ఫోన్ చేసి సమాచారం ఇవ్వగని తెలిపారు.

## పోచారం మున్సిపల్ ప్రజలకు నీలిమాలో ఉచిత వైద్య సేవలు అందించాలి

### జనగాం ఎమ్మెల్యే పల్లాను కోరిన మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(మార్చి, 21):
పోచారం మున్సిపాలిటీ పరిధిలోని నిరుపేదలకు నీలిమా ఆస్పత్రిలో ఉచిత వైద్య సేవలు అందించాలని కోరుతూ జనగాం ఎమ్మెల్యే, అనురాగ్ యూనివర్సిటీ చైర్మన్ పల్లా రాజేశ్వర్‌రెడ్డికి మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. నీలిమా ఆస్పత్రిలో జనగాం నియోజకవర్గం ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నగా పోచారం మున్సిపాలిలిటీ పరిధిలోని నిరుపేదలకు ఉచిత వైద్య సేవలు అందించాలని, ఆస్పత్రి ఆధ్వర్యంలో 86 ఉచిత వైద్య శిబిరాలు పెట్టి దాదాపు 45వుల మందికి పైగా 50శాతం రాయితీ గల కార్డులను అందించి పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం గొప్ప విషయమని కొండల్‌రెడ్డి కొనియాడారు. ఇలాంటి గొప్పమనస్సు అందరికి సాధ్యం కాదని, అదే గొప్ప మనస్సుతో మున్సిపాలిటీ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించాలని కోరారు.

## ఘట్‌కేసర్‌లో కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీ, సీఎం రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం

### ముఖ్యఅతిథిగా వజ్రేష్ యాదవ్, వేముల మహేష్‌గౌడ్ హాజరు

ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(మార్చి, 21):
సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో బీసీ రిజర్వేషన్ల బిల్లు, ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించిన సందర్భంగా ఘట్‌కేసర్‌లో మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలు యాదవ్ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించగా ముఖ్య అతిధులుగా మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్, నియోజకవర్గ కాంగ్రెస్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్‌గౌడ్ హాజరు కాగా అంబేద్కర్ విగ్రహం వద్ద సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, మున్సిపల్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరిగిలో ప్రశాంతంగా మొదటి రోజు పది పరీక్ష

- పరిగిలో 7 పరీక్ష కేంద్రాలు
- తొలి రోజు 9 మంది విద్యార్థుల గైర్హాజరు




పరీక్ష కేంద్రాలను పరిశీలిస్తున్న డీఎస్పీ శ్రీనివాస్.

పరిగి మేజర్ న్యూస్ (మార్చి 21). పదవ తరగతి విద్యార్థుల పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. పరిగి మండలంలో 1448 మంది విద్యార్థులకు 7 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. శుక్రవారం తొలిరోజు పరీక్షకు రెగ్యులర్ విద్యార్థులు 8 మంది, ఒక సప్లమెంటరీ విద్యార్థి మొత్తం 9 మంది మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు పరిగి మండల విద్యాధికారి గోపాల్ తెలిపారు. పరీక్ష కేంద్రాలను పరిశీలించిన డిఎస్పీ శ్రీనివాస్..... పరిగి పట్టణంలో పదవ తరగతి పరీక్ష కేంద్రాలను శుక్రవారం పరిగి డిఎస్పీ శ్రీనివాస్ స్థానిక సీఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై సంతోష కుమార్ లతో కలిసి పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులూ కలుగకుండా పరీక్ష ఏర్పాట్లు ఉండాలని సూచించారు.



పరీక్ష హాలులోకి వెళ్తున్న విద్యార్థిని హాల్ టిక్కెట్ పరిశీ లిస్తున్న ఏంఈఓ గోపాల్.

## వివాహిత అదృశ్యం...



సౌజన్య

మేడిపల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 21)ఃయాదగిరి గుట్టకు వెళ్లిన ఓ వివాహిత అదృశ్యమైన సంఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసు లు తెలిపిన వివరాల ప్రకారం.. బోడుప్పల్‌కి చెందిన పరుశురాం తన కుటుంబ సభ్యులతో కలిసి సిద్ది వినాయక నగర్ వివాసముంటున్నాడు. అయితే ఈ నెల 19వ తేది బుధవారం సాయత్రం 6 గంటలకు తన విధులు ముగించుకొని ఇంటికి రాగా తన భార్య సౌజన్య (23) ఇంట్లో కనిపించలేదు. వెంటనే ఆమెకు ఫోన్ చేయగా యాదగి రిగుట్టకు వెళ్లి వస్తానని సమాచారం ఇచ్చింది. రాత్రి వరకు సౌజన్య ఇంటికి చేరుకోకపోవడంతో ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ రావడంతో భర్త పరుశురాం మేడిపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన మేడిపల్లి పోలీసులు దర్యప్తు చేస్తున్నట్లు పోలీస్‌లు తెలిపారు.

## ఎంపికైన 14 మంది ఎంఎల్‌ఎచ్‌పి అభ్యర్థులకు ఈ నెల 24న కౌన్సిలింగ్

- జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి వెంకటరమణ



వికారాబాద్ జిల్లాప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 21)ః జిల్లాలో ఖాళీగా ఉన్న (14) ఎంఎల్‌ఎచ్‌పి అభ్యర్థుల యొక్క సెలక్షన్ జాబితా జిల్లా అధికారిక వెబ్సైట్ vikarabad.telangana.gov.inలో పొందుపర్చడం జరిగిందని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి వెంకట రమణ పేర్కొన్నారు. ఈ నెల 24 సోమవారం ఉదయం 10.30 గం. నుండి మధ్యాహ్నం 2.గం. వరకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కార్యాలయము ఎస్-17 హాల్ కలెక్టరేట్ క్యాంప్లెక్స్ వికారాబాద్‌లో ఎంపికైన అభ్యర్థులకు కౌన్సిలింగ్ నిర్వహించబడును. కావున అభ్యర్థులు తమ యొక్క అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో హాజరు కావాలని తెలిపారు.

## నేడు కుల్కచర్ల తైబజార్ వేలం పాట

- మండల పంచాయతీ అధికారి భాస్కర్ గౌడ్



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 21)ః నేడు కుల్కచర్ల గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో 2025-2026 సంవత్సరానికి సంబంధించిన సంత తైబజార్ బహిరంగ వేలం పాటను ఏర్పాటు చేస్తున్నామని మండల పంచాయతీ అధికారి భాస్కర్ గౌడ్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉదయం 10. గంటలకు ప్రారంభమయ్యే వేలంపాటలో పాల్గొనేవారు ముందుగా రూ. 50 వేల డిపాజిట్ చేయాలన్నారు. ఉత్సాహ వంతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మరింత సమాచారం కోసం 9505544677 నెంబర్ ను సంప్రదించాలన్నారు.

## నిఘా నీడలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతం

- 4 కేంద్రాల్లో 3 ముగ్గురు గైర్హాజరు
- ఎస్ఐ గిరి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు



గౌతమ్ మోడల్ స్కూల్ బందోబస్తు నిర్వహిస్తున్న ఎస్ఐ గిరి

యాలాల మేజర్ న్యూస్ (మార్చ్ 21)ః
మండలంలో శుక్రవారం పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగాయి. పదో తరగతి పరీక్షలను దృష్టిలో ఉంచుకుని మొత్తం 4 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు,కేంద్రాలలో 3 ముగ్గురు విద్యార్థులు గైర్హాజరైనట్లు విద్యాధికారి రమేష్ తెలిపారు. అగ్గనూర్,యాలాల, జెడ్పీహెచ్ ఎస్, ప్రతిభ,గౌతమ్ మోడల్ పాఠశాలలో ఉదయం 9-30 గంటల నుంచి మధ్యాహ్నం 12-30 గంటల వరకు పరీక్ష నిర్వహించారు. పరీక్ష సమయానికంటే ముందే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. మధ్యాహ్నం వరకు పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# ప్రశాంతంగా 'పది పరీక్షలు' ప్రారంభం

## పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన తహసీల్దార్ ఎంవివి ప్రసాద్







మంచాల, మేజర్ న్యూస్ (మార్చి 21) : పదవ తరగతి పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. విద్యార్థులు ఉదయం ఆలయాల్లో పూజలు చేసి మొదటి రోజు పరీక్షకు హాజరయ్యారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రుల రాకతో పరీక్ష కేంద్రాల వద్ద సందడి కనిపించింది. మండల కేంద్రంలో మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 8గంటలకే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్ష కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. మొదటి రోజు పరీక్షకు ఒక్కరు గైర్హాజరు కాగా, 450 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. పరీక్ష కేంద్రాలను తహసీల్దార్ ఎంవివి ప్రసాద్ తనిఖీ చేశారు.

# ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు

## మొదటిరోజు వంద శాతం హాజరు





కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 21): పదో తరగతి పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. కందుకూరు మండలంలో నాలుగు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. తొలిరోజు తెలుగు పేపర్‌కు 778 మందికి గాను 778 విద్యార్థులు హాజరైనట్లు ఎంఈవో నర్సింహ తెలిపారు. ఆయా పరీక్ష కేంద్రాలలో చీఫ్ సూపరిండెట్లు,డిపార్ట్‌మెంట్ అధికారులు, ఎప్పటి కప్పుడుపర్యవేక్షిస్తూ పకడ్బందిగా పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.

# దళితులపై దౌర్జన్యం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

- ★ లింగంపల్లి గ్రామ దళిత రైతులు
- ★ మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత



మంచాల, మేజర్ న్యూస్ (మార్చి 21) : మండలంలోని లింగంపల్లి గ్రామంలో సర్వే నంబర్ 56,57,58,60,61లోగల 11ఎకరాల బాండెడ్ లేబర్ భూములోకి వెళ్లకుండా అడ్డుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం లింగంపల్లి గ్రామానికి చెందిన దళిత రైతులు మాదిగ జేఏసీ నియోజకవర్గ అద్యక్షుడు కంబాలపల్లి భాస్కర్, ఉపాద్యక్షుడు పల్లాటి యాదయ్య ఆధ్వర్యంలో తహసీల్దార్ ఎంవివి ప్రసాద్‌ను కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా మాదిగ జేఏసీ నియోజకవర్గ అద్యక్షుడు కంబాలపల్లి భాస్కర్, ఉపాద్యక్షుడు పల్లాటి యాదయ్య మాట్లాడుతూ.. గ్రామంలోని కొంత మంది దళిత రైతులు గత 40 సంవత్సరాల క్రితం గ్రామానికి చెందిన కొంత మంది రైతుల వద్ద తమ భూమిలోకి వెళ్లడానికి బాట కోసం భూమిని కొనుగోలు చేశారని, కానీ ఇప్పుడు వారి కుమారులు ఆ బాట వెంబడి దళితులను తమ భూమిలోకి వెళ్లకుండా అడ్డుకుంటున్నారని తెలిపారు. అడ్డుకుంటున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత రైతులు పంతంగి జంగయ్య, బిక్షపతి, రాములు, పరమేష్, దంచుక బిక్షపతి, సంజీవ, బుగ్గయ్య, యాదయ్య, జేఏసీ నాయకులు ఏర్పుల శ్రీను, దుబ్బాక సూర్యం తదితరులు పాల్గొన్నారు.

# రెండేళ్ల కుమారునితో మహిళ అదృశ్యం



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 21): ఇంట్లో నుంచి కొడుకుతో బయటకు వెళ్లిన మహిళా అదృశ్యమైన సంఘటన చేవెళ్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.... ముడిమ్యాల గ్రామానికి చెందిన యంజాల కామిని వయస్సు 24 గురువారం మధ్యాహ్నం జాకెట్ కుట్టించుకుంటానని ఇంట్లో చెప్పి తన రెండేళ్ల కుమారుని తీసుకుని పోయింది. రాత్రైన ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు, తెలిసిన వారి వద్ద వెతికిన అచూకి లభించలేదు. భర్త యంజాల మహేందర్ ఫిర్యాదు మేరకు పోలీసులు ఫిర్యాదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌లకు పాలాభిషేకం..





జిల్లేడు- చౌదరి గూడెం. మేజర్ న్యూస్:( మార్చి, 21): మండల పరిధిలోని పెద్ద ఎల్కి చేర్ల గ్రామములో శుక్రవారము నాడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మెయిన్ రోడ్ లో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ రంగా సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే వీర్లపల్లీ శంకర్ లకు ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భుమగల్ల శ్రీనివాస్ ఆధ్వర్యములో పాలాభిషేకం ఘనంగా చేశారు. శ్రీనివాస్ మాట్లాడుతూ షాద్ నగర్ నియోజక వర్గ నికి మంచిరోజులు వస్తాయని ఆయన అన్నారు. మొదటగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వేశారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి స్థానిక ఎమ్మెల్యే విర్లపలి శంకర్ రాష్ట్ర ప్రభుత్వ ము బి సి లకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ఆమోదిం చారూ. మరియు ఎస్సి వర్గీకరణ బిల్లు ను ఆమోదించింది. గత ఎలక్షాన్ లో మన శంకరన్న పదే పదె మాట ఇచ్చారు. అప్పుడు మాట ఇచ్చినందుకు ఇప్పుడు మన ముఖ్యమంత్రి. ఎమ్మెల్యే శంకరన్న హామీలు నిలబెట్టుకున్నారు. అలాగే చిరకాల కోరిక లక్ష్మీదేవి పలీ ప్రాజెక్టు కు నిధులు మంజూరు చేయించిన ఘనత మన ఎమ్మెల్యే శంకరన్న కు దక్కిందని ఆయన అన్నారు. ఎమ్మెల్యే శంకరన్న కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేష్. ధనరాజ్. సుమన్. కొత్త శ్రీను. చెన్నగల్ల యాదయ్య హాసన్. పవన్ లు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణం కమనీయం

## నేదునూరులో రమణీయంగా అలువేలుమంగ పద్మావతి సమేత వెంకటేశ్వర కల్యాణం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 21): కందుకూరు మండలం నేదునూరు గ్రామంలో వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం అలువేలుమంగ,పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామీ కల్యాణం రమణీయంగా, అంగరంగవైభవంగా నిర్వహించారు. వేద బ్రాహ్మణోత్తముల వేద మంత్రోచ్చరణల మధ్య కల్యాణ తంతు నయన మనోహరంగా ప్రారంభమైంది. అలువేలుమంగ పద్మావతి అమ్మవార్ల నడుమ కల్యాణ వెంకటేశ్వరుడు చూడ ముచ్చటగా దర్శనమిచ్చారు.మహిళలు తలంబ్రాలతో కల్యాణానికి వచ్చారు. ధర్మకర్త కాసుల అంజిరెడ్డి ఆధ్వర్యంలో కళ్యాణోత్సవం నిర్వహించగా, సోలిపేట అమరేందర్‌రెడ్డి.కాసుల రామకృష్ణారెడ్డి, నారమోని శ్రీశైలంల దంపతులు, భక్తులు పాల్గొని కళ్యాణమహోత్సవాన్ని విజయవంతం చేశారు. వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి, సోలిపేట అమరేందర్‌రెడ్డి కుటుంబ సభ్యులు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు భారీ సంఖ్యలో కల్యాణాన్ని తిలకించి స్వామీ వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# చిన్నారిపైకి దూసుకెళ్లిన సిమెంటు బస్తాల ఆటో



శంషాబాద్, మేజర్ న్యూస్ (మార్చ్ 21) : శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని రాల్లగూడ దొడ్డిలో దారుణం చోటు చేసుకుంది. అక్రమ నిర్మాణం వద్ద పనికి వచ్చిన మేస్త్రి కూతురు పైకి దూసుకెళ్లిన సిమెంటు బస్తాలు లతో వచ్చిన టాటా ఆటో క్రింద పడి చిన్నారి మృతి చెందింది. ఈ నిర్మాణం తనది కాదు అంటూ ఓ రాజకీయ నాయకుడి పేరు చెప్పి తప్పించుకున్న ఇంటి యాజమాని చిన్నారి మృతితో కన్నీరు మున్నీరుతో బాధతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మనిగారు. ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు నిర్వహిస్తున్నారు శంషాబాద్ పోలీసులు

సూర్య
www.suryaa.com



# తీవ్ర గరిష్ట ఉష్ణోగ్రతలపై ముందస్తు చర్యలు తీసుకోవాలి

## ● అదనపు కలెక్టర్ రాధికా గుప్తా ● హీట్‌వేవ్ టాస్క్ ఫోర్స్ సమావేశంలో అవగాహన పోస్టర్ విడుదల



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 21)ః జిల్లాలో వేడి తీవ్రత పెరిగే పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రజారోగ్య పరిరక్షణకు తగిన చర్యలు ఇప్పటి నుంచే తీసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా, ఐఏఎస్ సూచించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయంలో నిర్వహించిన హీట్‌వేవ్ టాస్క్ ఫోర్స్ సమావేశంకు ఆమె అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా మాట్లాడుతూ, "తీవ్రమైన ఉష్ణోగ్రతలు ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపే అవకాశాలు ఉన్నందున, అన్ని శాఖల సమన్వయంతో సమగ్రమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి. హాట్ స్పాట్లను ముందుగానే గుర్తించి, త్రాగునీరు, వైద్య సదుపాయాలు, తక్షణ స్పందన చర్యలు సిద్ధంగా ఉంచాలి" అని సూచించారు. అలాగే రెవెన్యూ, వ్యవసాయం, నీరు–శానిటేషన్, విద్య, గ్రామీణాభివృద్ధి, ఐసిడిఎస్, వాతావరణ, సంక్షేమం, కాలుష్య నియంత్రణ బోర్డు తదితర శాఖల అధికారులకు ఆమె తగు సూచనలు చేశారు. ఈ సమావే శాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా. సి. ఉమా గౌరీ సమన్వయం చేశారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ప్రదర్శించడంతో పాటు, ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన పోస్టర్‌ను అదనపు కలెక్టర్ సమక్షంలో విడుదల చేశారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డా. ఉమా గౌరీ మాట్లాడుతూ, "తీవ్ర ఉష్ణోగ్రతల ప్రభావానికి గురయ్యే ప్రాంతాలైన మురికివాడలు, పాఠశాలలు, బహిరంగ వేదికలు వంటి హాట్ స్పాట్లను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో శీతలీకరణ చర్యలు, త్రాగునీటి సరఫరా, వైద్య సేవ లు అందుబాటులో ఉంచేందుకు ముందస్తు ప్రణాళిక అవసరం" అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో హీట్‌వేవ్ కారణంగా తలెత్తే ఆరోగ్యసమస్యలపై, ప్రజలకు ముందస్తు హెచ్చరికల పంపిణీపై, ఆరోగ్య కేంద్రాల సన్నద్ధత, అంబులెన్సులు, ఐస్ ప్యాక్స్ తదితర ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో డా. మల్లిశ్వరి – నోడల్ అధికారి, నాన్–కమ్యూనికబుల్ వ్యాధుల జిల్లా ప్రోగ్రామ్ అధికారి, డా. సత్యవతి – డిప్యూటీ జిల్లా వైద్యాధికారి (కీసర డివిజన్), డా. శోభారాణి – డిప్యూటీ జిల్లా వైద్యాధికారి (మాల్కాజిగిరి డివిజన్), డా. శ్రీదేవి –ఎన్‌వీబీడీసీపీ జిల్లా ప్రోగ్రామ్ అధికారి, డా. చంద్రకల – ఎంసీహెచ్ జిల్లా ప్రోగ్రామ్ అధికారి, డా. కౌశిక్ – జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి, మునిసిపల్ కమిషనర్లు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



### జ్యోతిరావు పూలె జయంతోత్సవ కమిటీ అధ్యక్షులుగా బండారి శంకర్



రాజేంద్రనగర్ (మేజర్ న్యూస్) రాజేంద్రనగర్ మహాత్మా జ్యోతిరావు పూలే జయంతోత్సవ కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు కే కృష్ణమాచారి మాజీ కమిటీ అధ్యక్షులు డి సత్యనారాయణ ముదిరాజ్ కే యాదయ్య అడిగే అర్జున్ భంగి శ్రీను రఘుగౌడ్ సమక్షంలో నిర్వహించిన సమావేశంలో శివరాంపల్లి కి చెందిన బండారి శంకర్ ను అధ్యక్షునిగా ఎన్నుకున్నారు ప్రధాన కార్యదర్శిగా రాజేంద్రనగర్ కు చెందిన ముడుమాల శ్రీకాంత్ ముదిరాజ్, కోశాధికారు లు గా పుంజాల శ్రీనివాస్ గౌడ్, వి చందు మీడియా సెల్ కన్వీనర్ గా బుడిగెల బాబురావు లను ఎన్నుకున్నారు.

## యశోద హాస్పిటల్ ఉచిత వైద్యశిభిరం అభినందనీయం

### ★మాజీ సర్పంచ్ గౌరిగె కలమ్మ రాజు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 21): గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు కార్పోరేట్ ఆసుపత్రులు ఉచిత వైద్యశిభిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని మాజీ సర్పంచ్ గౌరిగె కలమ్మరాజు అన్నారు. శుక్రవారం కందుకూరు మండలం ఆకులమైలారం గ్రామంలో మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో మలక్‌పేట్ యశోద హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేశారు. ఇట్టి శిభిరంలో కంటి, బి.పి, షుగర్, దీర్ఘకాలి వ్యాధులకు చికిత్సలు నిర్వహించి మందులు అందించారని, ఉచిత వైద్య శిభిరానికి గ్రామ ప్రజల నుండి విశేషమైన స్పందన లభించిందని మాజీ సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్లు శ్వేత,సుష్మకుమారి, ఆశోక్, రాజు, మధుర,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఒబెసిటీ సమస్యపై పోరాటం

### ప్రపంచ ఒబెసిటీ దినోత్సవం సందర్భంగా అవగాహన

హైదరాబాద్, మేజర్,న్యూస్: ప్రపంచ ఒబెసిటీ దినోత్సవాన్ని పురస్కరించుకొని, హైదరాబాద్ బ్లూ హాస్పిటల్స్కు చెందిన ప్రముఖ బెరియాట్రిక్ సర్జన్ డాక్టర్ వేణుమాధవ్ దేశగాని , ఒబెసిటీని కేవలం జీవనశైలికి సంబంధించిన సమస్యగా కాకుండా ఒక దీర్ఘకాలిక వైద్య స్థితిగా గుర్తించి దానిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. ప్రపంచ ఒబెసిటీ దినోత్సవాన్నీ పురస్కరించుకొని, విస్తృఎతమవుతున్న ఊబకాయ మహమ్మారిపై అవగాహన కల్పించడానికి, ప్రచారం చేయడానికి చర్యలు చేపట్టడానికి ఒక గ్లోబల్ వేదికగా పనిచేస్తుంది. ఊబకాయం వల్ల షుగర్, హృఎద్రోగ, కీళ్ల వ్యాధులు వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు కారణం అవుతుందని డాక్టర్ వేణుమాధవ్ దేశగాని వివరించారు. ఒబెసిటీ ఒక సమగ్ర వ్యాధి: ఇది జన్యు, పర్యావరణ మరియు జీవనశైలికి సంబంధించిన అంశాల ప్రభావంతో ఏర్పడుతుంది. మెటాబాలిక్ డిజార్డర్స్, శరీర కదలికలలో తగ్గుదల , జీవిత కాలం మరియు జీవన ప్రమాణాల తగ్గుదల వంటి అనేక సమస్యలతో ఒబెసిటీ అనుసంధానమై ఉంది. ఆహారం మరియు వ్యాయామం ముఖ్యమైనదైనా, తీవ్రమైన ఒబెసిటీ ( 35 /ఒ) ఉన్న వ్యక్తులు సంప్రదాయ పద్ధతుల ద్వారా స్థిరమైన బరువు తగ్గుదల సాధించడంలో సవాళ్లను ఎదుర్కొంటారు. ఇలాంటి సందర్భాల్లో, బెరియాట్రిక్ సర్జరీ వంటి వైద్య పద్ధతులు వినూత్న పరిష్కారాలను అందిస్తాయి.

## ఘనంగా మహాలక్ష్మి అమ్మవారి కుంకుమార్చన

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తిరుమల తిరుపతి దేవస్థానములు ధర్మ ప్రచార పరిషత్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ప్రతి నెలలో మూడవ శుక్రవారం జరిగే మహాలక్ష్మి అమ్మవారి కుంకుమార్చన ఘనంగా నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం తిరుమల తిరుపతి దేవస్థానంలో బాలాజీ భవన్ హిమాయత్ నగర్ నందు విశేషంగా నిర్వహించడమైనది. అర్చకులు నరసింహామూర్తి లక్ష్మీ అమ్మవారి సహస్రనామాలతో పూజా కార్యక్రమం జరిపించారు. దాదాపు 350 మంది మహిళలు పాల్గొని అమ్మవారిని కుంకుమ చేత అర్పించడమైనది. ఈ కార్యక్రమంలో టిటిడి ప్రాజెక్టు ఆఫీసర్ విజయలక్ష్మి, ఏఈఓ చతుర్వేదన సత్యనారాయన, ప్రోగ్రామ్ అసిస్టెంట్ గూడూరు హరినాథ్, పురాణ పండితులు చెంచులక్ష్మి, దేవాలయం టెంపుల్ ఇన్స్పెక్టర్ ప్రభు, ధర్మ ప్రచార మండలి సభ్యులు నిషిత తదితరులు పాల్గొన్నారు. పాల్గొనిన అందరికీ ప్రసాద విడుదలన, అదేవిధంగా అన్న ప్రసాద వితరణ చేసారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

కూకట్ పల్లి మేజర్ న్యూస్,కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని వివేకానంద నగర్ డివిజన్ వెంకటేశ్వర్ నగర్ లో గల సీనియర్ నాయకులు దుంభాల శ్రీనివాసరెడ్డి కుమారుడి పెళ్లి సందర్భంగా మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. శుక్రవారం సాయంత్రం వెంకటేశ్వర్ నగర్ లోని దుంబాల శ్రీనివాస్ రెడ్డి నివాసానికి విచ్చేసిన శ్రీనివాస్ గౌడ్ నూతన దంపతులైన దుంబాల ప్రభాత్ రెడ్డి, మహిక దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి సీనియర్ పాత్రికేయులు ఆర్కే దయాసాగర్, కాంట్రాక్టర్ గుట్ట శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ ఈటల రాజేందర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శ్రీనివాస్ ముదిరాజ్

మల్కాజిగిరి–మేజర్ న్యూస్: మల్కాజిగిరి ఎంపీ, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్ జన్మదినం పురస్కరించుకుని గురువారం సాయంత్రం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ ముదిరాజ్, ఆయనను కలిసి పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించి హార్ధిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు మల్కాజిగిరిలో నిర్వహించిన ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలో ఆయన, మల్కాజిగిరి, మౌలాలి డివిజన్‌ల కార్పొరేటర్లు శ్రవణ్ , గున్నాల సునీత శేఖర్ యాదవ్, బీజేపీ జిల్లా కో–కోశాధికారి జీడి బాలచందర్ గౌడ్, సీనియర్ నాయ కులు బక్క నాగరాజు, ఉడుత నవీన్ తదితర నాయకులతో కలిసి కేక్ కట్ చేసి, వారికి తినిపించారు

## మహిళ మెడలో నుంచి పుస్తెల తాడు అపహరణ



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న సీఐ శ్రీధర్‌రెడ్డి, ఎస్సై అబ్దుల్ రవూఫ్

బొంరాస్‌పేట్, మార్చి 21 (మేజర్‌న్యూస్): ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తి చొరబడి మహిళ మెడలో నుంచి బంగారు పుస్తెల తాడు అపహరించుకు వెళ్లిన సంఘటన బొంరాస్‌పేట్ మండలంలో శుక్రవారం జరిగింది. ఎస్సై అబ్దుల్ రవూఫ్ తెలిపిన వివరాల మేరకు... బొంరాస్‌పేట్ మండలం తుంకిమెట్ల గ్రామానికి చెందిన వడ్ల సంగమేశ్వరచారి ఇంట్లో భార్య సుస్మిత ఇంట్లో ఒంటరిగా ఉండగా శుక్రవారం మధ్యాహ్నా సమయంలో గుర్తు తెలియని వ్యక్తి ఇంట్లోకి చొరబడి ఆమెపై స్ప్రే వేసి మెడలో ఉన్న రెండున్నర తులాల బంగారు పుస్తెల తాడు లాక్కోని వెళ్లాడు. ఈ సంఘటనపై బాధితురాలి బావ శేఖరచారి ఫిర్యాదు మేరకు కొడంగల్ సీఐ శ్రీధర్‌రెడ్డి, ఎస్సై అబ్దుల్ రవూఫ్ అక్కడికి చేరుకొని పరిశీలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# 10 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

### ● జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



పరీక్షా కేంద్రాన్ని సందర్శించినకలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 21)ః పధవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పరీక్షల నిర్వాహకుల కు ఆదేశించారు. శుక్రవారం పదవ తరగతి పరీక్షలు జిల్లా లో 69 సెంటర్ లలో ప్రారంభం కాగా జిల్లా లోని జడ్ పి ఎచ్ ఎస్ బాలురు , జడ్ పి ఎచ్ ఎస్ బాలికలు, సెంట్ అనంతోనీ హై స్కూల్, సంగం లక్ష్మి బాయి బాలికల స్కూల్ లలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. 12892 మంది విద్యార్థుల లో 12832 మంది హాజరయ్యారని,60 మంది గైర్హాజరైనట్లు అధికారులు కలెక్టర్ కు తెలిపారు. విద్యార్థులకు తాగునీరు, టాయిలెట్, విద్యుత్తు, వైద్య సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ నిర్వాహకులకు ఆదేశించారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమములో సెంటర్ ఇంచార్జిలు, సంబధిత అధికారులు ఉన్నారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు కే. రాజిరెడ్డి

దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 21)ః దోమ మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి బోయిని అనంతయ్య కూమారుడి జరిగిన జన్మదిన వేడుకల్లో మాజీ సర్పంచ్ రాజిరెడ్డి పాల్గొన్నారు. ఆయనతో పాటు పార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ డప్పు శేఖర్, పార్టీ నాయకులు యాదయ్య,కమర్, మాజీ వార్డ్ సభ్యులు బండి సాయిలు,గోపాల్ గౌడ్ పాల సంగం మాజీ చైర్మన్ యాదయ్య,శివ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొని కుమారుడిని ఆశీర్వదించారు.

## సీఎంకు కృతజ్ఞతలు!–మేరీ మాదిగ

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః ఎస్సీవర్గీకరణకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెల్పడంపై సీఎం రేవంత్‌రెడ్డికి మాదిగ సామాజిక వర్గం మహిళానేత మేరీ మాదిగ హర్షం వ్యక్తం చేసారు. ఎస్సీ వర్గీకరణ పోరాటంలో ముందునుండి నేటివరకు తాము నిరంతరం పోరాటం చేసామని, నేటికి కల నిజమైందని మేరిమాదిగ తెలిపారు. రవీంద్రభారతి ప్రాంగణానికి పెద్ద ఎత్తున్న ఎంఆర్‌పీఎస్‌నేతలు తరలి వచ్చారు. అసెంబ్లీకి వెళ్ళిసీఎంను కలిసి సీఎంకు ఈమేరకు వారు కృతజ్ఞతలు తెల్పారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎస్సీవర్గీకరణ చేసి తన చిత్తశుద్ధి నిరూపించుకున్నారని కృతజ్ఞతలు తెలిపారు.